# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 10, మార్చి 2025 | 16 పేజీలు


## పదేళ్లుగా పడావు పడ్డ బ్రిడ్జీ నిర్మాణం నేడు పూర్తి చేసుకుంటున్నాం



16లో.. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



# సబ్సిడీపై సోలార్ యూనిట్లు



- పీఎం సూర్య ఘర్ పథకం అమలు
- సోలార్ విద్యుత్తు పానళ్ళ ఏర్పాటుకు ముందుకు వస్తున్న జనం
- తగ్గనున్న విద్యుత్ బిల్లులు
- సోలార్ వినియోగంతో పర్యావరణానికి మేలు
- జాతీయ బ్యాంకుల నుండి రుణం పొందవచ్చు

**జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త :** రోజురోజుకు ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా విద్యుత్తు వాడకం కూడా పెరుగుతుంది. దీంతో బిల్లులు కూడా ఎక్కువ మొత్తంలో వస్తున్నాయి. వేసవి కాలము ప్రవేశించిందంటే విద్యుత్ వినియోగము రెండు మూడు ఇంత లు పెరుగుతుంది. ఈ క్రమంలో విద్యుత్తు బిల్లులు కూడా పెద్ద మొత్తంలో వస్తున్నాయి. వేసవిలో కూలర్లు, ఏసీలు ఎక్కువగా వినియోగిస్తారు. దీంతో విద్యుత్ బిల్లులు కూడా మండుతున్నాయి. సూర్య రష్మితో విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేందుకు సోలార్ విద్యుత్తు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత కొంతకాలంగా ఎక్కువ సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు సోలార్ విద్యుత్తును వినియోగిస్తున్నారు. ప్రతి సంవత్సరం సోలార్ విద్యుత్తు వినియోగించే వారి సంఖ్య పెరుగుతుంది.ఈ క్రమంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకము అమలు చేస్తున్నారు. సబ్సిడీపై సోలార్ యూనిట్లు అందజేస్తున్నారు. జాతీయ బ్యాంకుల కూడా రుణాలను ఇస్తుండడంతో విరివిగా సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సోలార్ ప్యానల్స్ తీసుకున్న వారి సంఖ్య పెరిగింది. ఒకటి నుంచి ఆరు కిలోవాట్ల సామర్థం వరకు ప్యానళ్లు పొందవచ్చు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే 97!! వరకు గృహాల యజమానులు ఇళ్లపై సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకున్నారు.



2 లో..

# బిట్టుపల్లిలో పెద్దపులి సంచారం

- భయాందోళనలో గ్రామస్తులు
- రాత్రుళ్ళు జాగారం చేసిన గ్రామస్తులు

మంథనిరూరల్, ప్రభాతవార్త : మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామ శివారులో శనివారం సాయంత్రం పెద్దపులి రోడ్డు దాటుతుండగా గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు చూడడంతో పెద్దపులి భయంతో గ్రామ ప్రజలు రాత్రులు నిద్ర లేకుండా జాగారం చేస్తున్నారు. బిట్టుపల్లి గ్రామానికి చెందిన బోనగిరి సతీష్ అనే రైతు శనివారం రాత్రి తన పొలం నుండి ఇంటికి వస్తుండగా పెద్దపులి రోడ్డు దాటుతుండగా చూశాడు ఈ విషయం గ్రామస్తులకు తెలియజేయడంతో గ్రామస్తులు భయాందోళనకు గురై ఫారెస్ట్ అధికారులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు..



2 లో..

# అధికారులే అమ్మానాన్నయ్యారు

కరీంనగర్ కళాభారతిలో పెళ్లి జరిపించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: అదొక వైభవోపేతంగా జరిగిన ఘట్టం.. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వివాహ వేడుక.. ఈ వేడుకకు కరీంనగర్ లోని కళాభారతి ఆడిటోరియం వేదిక అయింది. ఈ పెండ్లికి పెద్దలుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దలుగా వ్యవహరించారు. ఈ వివాహ వేడుకకు ఒక ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సధనంలో పెరిగిన ఓ అనాథ యువతికి ఆదివారం కరీంనగర్ కళాభారతిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు.



9లో..

## రెనే హాస్పిటల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

ముఖ్య అతిథిగా సినీ నటి లహరి షారి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కరీంనగర్ రెనే హాస్పిటల్ ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిగ్ బాస్ 5 కంటెస్టెంట్ సినీనటి ఎంటర్ప్యానర్, సోషల్ యాక్టివిస్ట్, లహరి షారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు..



9లో..

# సబ్సిడీపై సోలార్ యూనిట్లు

మొదటిపేజీ తరువాయి

సూర్యగర్ యోజన పథకం కింద వీటిని ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్తు వినియోగించుకుంటున్నారు. దరఖాస్తులు చేసుకోగానే విద్యుత్ శాఖ అధికారులు గృహాలకు వచ్చి పరిశీలించి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు అనుమతిస్తున్నారు. మరి కొంతమంది సోలార్ ప్యానల్స్ కొనుగోలు చేసుకునేపనిలో ఉన్నారు. ఒక్కో కుటుంబం ఒకటి నుంచి మూడు కిలోవాట్ల సామర్థం కలిగిన సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. కిలో వాట్ సామర్థం గల సౌర విద్యుత్తు ప్యానెల్ ఏర్పాటు చేసుకోవడానికి 80,000 వేల రూపాయలు ఖర్చు కాగా కేంద్ర ప్రభుత్వము 30 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుంది. రెండు కిలోవాట్ల సామర్థం గల సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకునేందుకు 1,60,000 ఖర్చుకాగా కేంద్ర ప్రభుత్వము 60 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. మూడు కిలోవాట్ల సామర్థం తో కూడిన సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేందుకు రెండు లక్షల పదివేలు రూపాయలు ఖర్చు వస్తుండగా కేంద్ర ప్రభుత్వము 78 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వనుంది. మూడు కిలోమీటర్ల సామర్థం కలిగిన ప్యానల్ తో నెలకు 400 నుంచి 500 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి కానుంది. ఐదు కిలోమీటర్ల ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే మూడు లక్షల ఇరవై వేల రూపాయలు ఖర్చు వస్తుంది. ఇందులో 78,000 రూపాయలు రాయితీ లభిస్తుంది. నెలకు 600 యూనిట్లు వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. వినియోగదారులు వాడుకున్న తర్వాత మిగిలిన విద్యుత్తు ను విద్యుత్ శాఖ కొనుగోలు చేసుకుని యూనిట్కు మూడు రూపాయల 25 పైసల చొప్పున ఆరు నెలలకు ఒకసారి నగదు చెల్లిస్తుంది. సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులు జాతీయ బ్యాంకుల నుంచి రుణం కూడా తీసుకోవచ్చు. ప్యానెల్స్ ఏర్పాటు చేసే కంపెనీ వారు జాతీయ బ్యాంకు అధికారులతో మాట్లాడి ఆయా బ్యాంకుల నుంచి రుణము మంజూరు చేయిస్తారు. తీసుకున్న రుణం బ్యాంకుకు వాయిదాల రూపంలో అనుకున్న సమయంలో చెల్లించాలి. వాయిదాల తేదీల ప్రకారము రుణాన్ని చెల్లించాల్సి ఉంటుంది. సౌర విద్యుత్తు ప్యానల్స్ పొందేందుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే సమయంలో వ్యక్తిగత వివరాలు సెల్ నంబర్స్ ఓటిపి ఇంటి విద్యుత్తు సర్వీస్ కనెక్షన్ తదితర వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులను విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తారు. ఆ తర్వాత విద్యుత్ శాఖ సిబ్బంది గృహాలకు వెళ్లి పరిశీలించి సౌర విద్యుత్తు ప్యానెల్స్ ఏర్పాటుకు సాంకేతికపరమైన అనుమతులు ఇస్తారు. వినియోగదారులకు ఇష్టమైన కంపెనీని ఎంపిక చేసుకుంటే సదర్ కంపెనీ సిబ్బంది వచ్చి ప్యానెల్స్ ఏర్పాటు చేస్తారు. అనంతరం లబ్దిదారుల ఖాతాలో సబ్సిడీ సొమ్ము జమ చేస్తారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 540 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. 517 మంది సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నారు. మరో మూడు శాతం మంది ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా సూర్యరష్మితో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకుగాను సోలార్ విద్యుత్తును వినియోగించుకునేందుకు సోలార్ యూనిట్లు సబ్సిడీపై తీసుకుంటున్నారు. తీసుకున్న వారికి మంచి ప్రయోజనం కలుగుతుండడంతో వారిని చూసి మిగిలిన వారు కూడా సబ్సిడీపై సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకునే పనిలో ఉన్నారు. సౌర విద్యుత్ వినియోగంతో విద్యుత్ బిల్లులు తగ్గటంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని విలువైన భూగర్భ ఖనిజాలను పరిరక్షించుకోవచ్చని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు. అధికారులు కూడా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నారు. సబ్సిడీపై సోలార్ యూనిట్లు అందజేస్తుండడంతో వినియోగదారులు ముందుకొస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా వేసవిలో సోలార్ విద్యుత్ వినియోగము వినియోగదారులకు ఎంతో లబ్ది చేకూరుస్తుంది. ఈ క్రమంలోనే సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకుంటున్నారు.

# కృత్రిమమేధ నేటి విద్యా వ్యవస్థకి మంచిది కాదు





## విలువలతో కూడిన విద్య బోధన అవసరం

### మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ

ఖమ్మం విద్య విభాగం మార్చి 9, ప్రభాత వార్త:

కృత్రిమమేధ నేటి విద్యావ్యవస్థకి, సామాజానికి మంచిది కాదని, విలువలతో కూడిన విద్య వ్యవస్థ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక పుట్టకోటలో శ్రీచైతన్య గ్లోబల్ క్యాంపస్ లో శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫ్యూచరిస్టిక్ గ్లోబల్ ఎడ్యుకేషన్ బియాండ్ బౌండరీస్ అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు.... అంతర్జాతీయ విద్యా ప్రమాణాల ద్వారా నేటి తరం విద్యార్థులు వారి లక్ష్యాలను సునాయాసంగా అధిగమించే విధంగా ముందుకు సాగాలని, ప్రస్తుత మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా సీ.బీ.ఎస్.ఈ. కేంబ్రిడ్జ్ గ్లోబల్ ఎక్స్పోజర్ కోసం విద్యార్థులకు అంతర్జాతీయ విద్యను అందించడానికి ఏర్పాటు చేసిన శ్రీచైతన్య గ్లోబల్ క్యాంపస్ ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. ఈ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన ప్రతి అంశాన్ని, విద్యార్థులను సూక్ష్మంగా పరిశీలించానని, ఇలాంటి ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే పాఠశాలను నిర్మించిన తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీమల్లెంపాటి శ్రీధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకత మేధో ఉత్సుకత ప్రేరేపించడం ద్వారా అంతర్గత క్రమశిక్షణ అవగాహన రెండింటిని అభివృద్ధి పరచటంతో పాటు, పోటీ ప్రపంచంలోని సవాలను ఎదుర్కొనేందుకు విద్యార్థుల విజయాన్ని నిర్ధారించడానికి ఒక అసాధారణమైన అభ్యసన శైలిని ప్రవేశ పెడుతున్నామని అన్నారు. పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మల్లెంపాటి సాయిగీతిక మాట్లాడుతూ ఫ్యూచర్ పాత్ వేస్ ఆరు మార్గాలతో 21వ శతాబ్దపు నాయకులుగా ఉండేందుకు క్రక్స్, కంపానియన్, ఎన్రిచ్మెంట్, ప్రిపరేటరీ, లీడర్షిప్ ప్రావీణ్యతతో రూపొందించబడుతుందని, ఇది విద్యార్థులను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, శ్రీచైతన్య విద్యాసంస్థల ఎ.జి.యం.లు, కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బిట్టుపల్లిలో పెద్దపులి సంచారం



మొదటి పేజీ తరువాయి..

ఫారెస్ట్ అధికారులు పోలీసులు వచ్చి పాదముద్రలను గుర్తించి పెద్దపులి పాదం ముద్రలుగా గుర్తించారు. బిట్టుపల్లి గ్రామ శివారులో పెద్దపులి సంచరించడంతో చుట్టుపక్కల గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. జిల్లా ఫారెస్ట్ అధికారి శివయ్య బిట్టుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో మాట్లాడి భయాందోళనకు గురికా వద్దని ఆందోళన చెందవలసిన పనిలేదని శనివారం రాత్రి ఊర్లో ప్రజలందరితో మాట్లాడారు. ఆదివారం ఉదయం పెద్దపులి పాదముద్రలు మళ్ళీ కనిపించాయి శాస్త్రుల పల్లి వైపు కెళ్ళిపోయినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా పెద్దపులి సంచారం బిట్టుపల్లి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# ఎల్.ఆర్.ఎస్.పై అవగాహన సమావేశం

### జిల్లా రిజిస్ట్రార్ రవీందర్‌రావు

ఖమ్మం, మార్చి 9, ప్రభాతవార్త

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్.ఆర్.ఎస్. ను అనుసరించి రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన విధివిధానాలపై అవగాహనకు నేడు (సోమవారం) స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశం సోమవారం ఉదయం 9.00 గంటల నుండి చేపడుతున్నట్లు, ఇట్టి సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్ల యజమానులు, ప్లాట్ల యజమానులు, దస్తావేజు లేఖరులు హాజరుకావాలని జిల్లా రిజిస్ట్రార్ అన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ఎల్.ఆర్.ఎస్. పై పూర్తి అవగాహన కల్పిస్తారని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబూరు దయాకర్‌రెడ్డి

రఘునాదపాలెం మార్చి 9 ప్రభాతవార్త

రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండ గ్రామపంచాయతీలో భూక్యా శంకర్‌బుజ్జి దంపతుల పెద్ద కుమారుడు భూక్యా భావ్సింగ్ వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబురు దయాకర్ రెడ్డి గారు పాల్గొని పట్టు వస్త్రాలతో నూతన వధూవరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈర్లపూడి మాజీ సర్పంచ్ దేవ్ సింగ్, రఘునాధ పాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్.., నీతి వెంకన్న, భూక్యా వేంగల్, భాస్కర్, రవి, క్రిష్ణ, మాల్సుర్, భీమా మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులోఆరుగురు పేకాట రాయుళ్లు

క్రైమ్ ఖమ్మం మార్చి 9 ప్రభాతవార్త :

అజ్ఞాత వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పేకాడుతున్న అదుపులో తీసుకున్న సంఘటన ఇది. ఖానాపురం హవేలీ పోలీసుల కథనం ప్రకారం ఆదివారం ఖమ్మం పొదిలి లక్ష్మీ నగర్ నాగార్జునసాగర్ కాలువ కట్ట పక్కన ఖాళీ స్థలంలో పేకాడుతున్నవారు పట్టుబడ్డారు, నమ్మదగిన సమాచారం మేరకు వారి వద్ద నుండి రూ 17,490 స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# దళిత పక్షపాతిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- ముత్తారం మండలంలోని ఎస్సీ కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు
- రూ.97.50లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఓడేడులో మంత్రి శ్రీధర్‌బాబు చిత్ర పటానికి పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.



గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దళితులు అన్నింటా వెనుకబడ్డారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దళిత పక్షపాతిగా పని చేస్తుందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య అన్నారు. ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో గల ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి కోసం 97.50లక్షల రూపాయలు మంజూరు అయ్యా యని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలోని ఓడేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంత్రి చిత్ర పటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏనాడూ దళితులను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకొని మంథని నియోజక వర్గంలోని దళితుల కాలనీల్లో మౌళిక సదుపాయాలను మెరుగు పరిచేందుకు నిధులను మంజూరు చేయించారని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా దళితుల పక్షాన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవెన సంపత్, దళిత నాయకులు రత్న జంపయ్య, మాట్ల రవి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రత్న కొమురయ్య, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రత్న నాగరాజ్, రత్న శంకర్, కల్వల మొగిలి, రత్న సందీప్, రత్న రమేష్, రత్న సమ్మయ్య, రత్న స్వామి, రత్న రాజయ్య, రత్న శ్రీమాన్, ముత్తారం గ్రామ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్, మండలం సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఓడేడు గ్రామ సీనియర్ నాయకుడు కోటగిరి శ్రీనివాస్, తీగల సత్తన్న, సుదాడి సంపత్ రావు, అల్లాడి రాజు, నారాయణ, మంత్రి సారయ్య, నరాల మల్లయ్య, రత్న స్వామి తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

చందుర్తి మార్చి 9 ప్రభాతవార్త:



బావిలో పూడికతీత తీస్తున్న కార్మికునిపై మట్టి పెళ్లలు పైన పడి కార్మికుడు మృతి చెందినసంఘటన చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన గద్దెరాసి రాములు(44) ఆదివారం తెల్ల వారుజామున మృతి చెందాడు. ఈ సంఘటన గ్రామంలో తీరని విషాదాన్ని నింపింది. స్థానికుల,పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళ్లితే ఇదేమండలంలో జోగాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య అనేరైతుకు చెందిన వ్యవసాయ బావిలో పూడికతీత పనులుచేస్తున్న సమయంలో మట్టి పెళ్లలు పడి లింగంపేటగ్రామానికి చెందిన గద్దెరాసి రాములు తలకు శనివారంసాయంత్రం తీవ్ర గాయాలైయ్యాయి. ఇతని వెంటనేవేములవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడవైద్యులు పరీక్షలు నిర్వహించి, చికిత్స అందించారు. వైద్యంచేస్తున్న క్రమంలోనే అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో వైద్యులు హైదరాబాద్ కు తరలించాలని సూచించారు.తరలిస్తున్న క్రమంలోనే మార్గం మధ్యలోనే మృతిచెందాడు. మృతిని భార్య నర్సవ్వ ఫిర్యాదు మేరకుజోగాపూర్ గ్రామానికి చెందిన బావి యాజమానిమల్లయ్యపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు. మృతునికి భార్యతో పాటు కూతురు,కుమారుడు ఉన్నారు.

### ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం శివార్లలోని ఆదివారం రోజున ఎస్సా రెస్పీ కెనాల్లో గుర్తు తెలియని మహిళ మృతదేహం తేలడంతో కలకలం రేపింది పలువురు స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు కాలువలో నుండి బయటకు తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మహిళా యొక్క వివరాలు మృతికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### యువతి ఆత్మహత్య

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని దమ్మయపేట గ్రామానికి చెందిన మన్నెగుంట్ల పుష్పలత 24 తండ్రి రాజేందర్ వడ్డెర కులం కొన్ని సంవత్సరాలుగా మతిస్థిమితం లేక ఆర్థిక ఇబ్బందుల వలన జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులోని శివలింగాల గుట్ట పైన చెట్టుకి తన చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లి లక్ష్మీ యొక్క ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే చర్యలు -సిఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ రేషన్ బియ్యం అమ్మినా, కొన్నా నేరమే నని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లుల్లలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. గ్రామ శివారులో రేషన్ బియ్యం నిల్వ ఉందని సమాచారం రాగా..ఎస్ ఐ కిరణ్ కుమార్, విజిలెన్స్ సిబ్బంది వెళ్లి సుమారు 17 బస్తాల బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. బియ్యం నిల్వ చేసిన వ్యక్తి పోలీసుల రాకను గమనించి పారిపోయినట్లు పేర్కొన్నారు.

## మాజీ సర్పంచి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రభాత వార్త ఎలిగేడు:



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలిగేడు మండలం ముప్పిరి తోట మాజీ సర్పంచి పెద్దల ఐలయ్య తండ్రి పోచయ్య మృతి చెందడంతో ఆదివారం పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు వీరి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు వీరి వెంట మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి జల్లి రమేష్ విజయ్ లు ఉన్నారు

## రాయల సుభాష్ చంద్ర బోస్ ఆశయాలని కొనసాగిద్దాం

గోదావరిఖని, ప్రభాతవార్త:




విప్లవ మేధావి, ప్రతిఘటన ఉద్యమ దళపతి రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలని కొనసాగిద్దామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ అన్నారు. రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయల చంద్రబోస్ పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించినప్పుడే ఆయనకు మన అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.కృష్ణ, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, డి.బుచ్చమ్మ, ఎం.కొమరయ్య, చింతల శేఖర్, ఎర్ల రవికుమార్, ఐ.సాంబయ్య, లక్ష్మి, పద్మ, శ్రీనివాస్, సంతోష్ తదితరులున్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణి

చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల 10వ తరగతి చదువుతున్న 46 మంది విద్యార్థులకు లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాసుల రవికుమార్ పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని, తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలని అన్నారు. ఆదర్శ పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ తన సంపాదనలో కొంత భాగము గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాసేవకై కేటాయిస్తూ రవికుమార్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచాడని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు రంజిత్‌కుమార్, సందీప్, రాజు, లీడ్ ఫౌండేషన్ చెన్నారావుపేట మండల ఇంచార్జి ఎన్‌హెచ్ఆర్సి జిల్లా అధికారి ప్రతినిధి, నర్మెట్ట యాదగిరి, రజిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.




# పసుపు రైతు మహా ధర్నా విజయవంతం చేయాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



పసుపు బోర్డ్, పసుపు మద్దతు ధరకోసం దశాబ్దాల పాటు పోరు చేసి పసుపు బోర్డ్ సాధించుకున్న, మద్దతు ధర విషయంలో ఇంకా నలిగిపోతున్న పసుపు రైతు నేడు మార్కెట్ లో పసుపు ధర క్వింటాల్ కి పదివేలు కూడా రానటువంటి పరిస్థితుల్లో మరోమారు రైతులు పోరుబాట పట్టి రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మార్చ్ 11 రోజున చలో మెట్ పెల్లి పసుపు ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వగా, ఈ ధర్నా ను విజయవంతం చెయ్యాలని రైతు ఐక్య వేదిక నాయకులు కోరారు. కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, చిన్న మెట్ పల్లి, జోగిన్ పల్లి రైతులను కలుస్తూ ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా రైతు ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ పోరాడి పసుపు బోర్డ్ సాధించుకున్న, మనం కోరుకున్న మద్దతు ధర క్వింటల్ కి రూ. 15వేలు కలగానే మిగులుతుందని, రైతు పంట చేతికి వచ్చే సమయానికి దళారుల మార్కెట్ జూదంలో పసుపు రైతు నష్టపోతున్న తరుణం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి గతంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారిలా మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మార్కెట్ ఇంటర్వేన్షన్ స్కీం కింద రైతుకు గిట్టుబాటు ధర దక్కేలా కొనుగోలు చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ తోట లింగారెడ్డి, దాగే వెంకటేష్,దాగే గంగాధర్, తోట వెంకటేష్, బక్క మహేష్, భాషా, చంద్రశేఖర్, రాజన్న, ఎల్లేటి రాజు, బద్దం లక్ష్మారెడ్డి, మార్ శేఖర్ రెడ్డి, గడ్డం మోహన్ రెడ్డి, గంగరాజు, కేంచు ఎర్ర మల్లయ్య, నాగులపల్లి అశోక్, నాగులపల్లి నడిపి లింగారెడ్డి, చీటీ కిషన్ రావు, నాగుల పల్లి చిన్న రాజేందర్, కళ్లెం నర్సయ్య, మాజీ జోగానపల్లి ఉపసర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, తిరుపతి,ఏలేటి రామిరెడ్డి, కొమ్ముల బుచ్చిరెడ్డి, బద్దం రామనుజం,ఏలేటి బుచ్చిరెడ్డి మారు శేఖర్, కొమ్ముల మహిపాల్, రెబ్బాస్ తిరుపతి, పనిషట్టి రాజేశం, బద్దం బుచ్చిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## కోరుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ నూతన కార్యవర్గం

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కటుకం గోవర్ధన్, ఉపాధ్యక్షుడిగా వాజిద్, ప్రధాన కార్యదర్శిగా అల్లే రమేష్, సహాయ కార్యదర్శిగా వడ్లకొండ రమేష్, కోశాధికారిగా మండలోజు అంజయ్యలు ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కటుకం గోవర్ధన్ మాట్లాడుతూ తనను నమ్మి రెండవసారి అధ్యక్షుడిగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎల్లవేళలా సొసైటీకి అందుబాటులో ఉంటూ ఏ రకమైన అవసరం ఉండి మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ వారు అడిగినచో తీరుస్తానని , సొసైటీ అభివృద్ధికి సహకారం అందిస్తానని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

కథలాపూర్ మార్చి 9 ప్రభాతవార్త:



కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ మడేలేశ్వర స్వామి నూతన విగ్రహా ప్రతిష్ఠాపన చేశారు. శివలింగం, నంది, ధ్వజస్తంభంలను ప్రతిష్టించారు. పురోహితులు నారంభట్ల నరేష్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులతో ప్రాణప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు.ఉదయం నుండి పుణ్యాహావచనం,గర్తన్యాసాలు,యంత్రస్థాపనం, విగ్రహస్థాపనం, ప్రాణప్రతిష్ఠ,కుంకుమార్చన, పూర్ణాహుతి, కల్యాణం పూజలు చేశారు. భక్తులకు ఆశీర్వచనాలు చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో శాంతి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఓం నమః శివాయ అనే నామస్మరణతో ఆలయమంతా మారుమ్రోగింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.కార్యక్రమంలో వేదపండితులు, రజకసంఘ పెద్దమనుషులు సభ్యులు, మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య మాజీ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి మాజీ సర్పంచ్ ఎంపిటిసి బిజెపి సీనియర్ నాయకులు గాంధారి శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనరావుపేటలో వీధి కుక్కల బెడద నివారించాలి

### -కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలం లోని కొనరావుపేట గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధి కుక్కల బెడద ఎక్కువ అయిందని,వీధి కుక్కల బెడద నివారించాలని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మారు జనార్దన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో వీధి కుక్కల దాడిలో దాదాపు పది మంది గ్రామస్తులు గాయపడ్డారని, శనివారం సాయంత్రం మరో ఐదుగురు కుక్క ల దాడిలో గాయపడగా,కోరుట్ల ప్రభుత్వ దవాఖాన కు వెళ్లి టీకాలు వేయించుకోవడం జరిగిందన్నారు.కుక్కల బెడద ఇలాగే ఉంటే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని,ఇకనైనా అధికారులు స్పందించి,తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని సార్ గమ్మ గల్లీలో క్రేజీ కిట్టి మహిళలందరూ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కేక చేసి అంగరంగ వైభవంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిత మమత ఉమా స్వాతి శ్రీలత కళావతి పద్మ లక్షి ్మ అనురాధ సుమ మాధవి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నరేష్ రెడ్డి

భీమారం, ప్రభాతవార్త:



మండలంలోని మోత్కరావుపేట గ్రామానికి చెందిన గడ్డం శశికుమార్ శ్రీజ గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆశీర్వదించారు. వారి వెంట మేడిపల్లి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి మకిలి ఇజ్రాయిల్, మార్కెట్ కమిటీ సభ్యులు దాసరి గణేష్, మాజీ సర్పంచ్ దుంపెట లక్ష్మీ ్మనర్సయ్య, దువ్వస గంగాధర్, ఏనుగుంటి హరీష్, దొనిపల శంకర్, బంగారు దీపక్, వెంకటేష్ తదితరులున్నారు..

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. 14వ డివిజన్ చైతన్యపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి!! కందుల సతీష్ మాట్లాడుతూ స్త్రీ మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజిత, ఇరుకుల్ల సంతోష్, గొల్లపల్లి మల్లికార్జున్, కన్నూరి స్వరూప, గొల్లపల్లి స్వరూప, బొక్క సుమలత, రేణుకుంట లత తదితరులున్నారు. అదేవిధంగా 25వ డివిజన్ చంద్రబాబు కాలనీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమ శిఖరం రాయల సుభాష్‌చంద్రబోస్

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త:

నర్సంపేట డివిజన్ కేంద్రంలో పార్టీ ఆఫీసులో సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ నర్సంపేట డివిజన్ కమిటి ఆధ్వర్యంలో భారత విప్లవోద్యమ అగ్రనాయకులు, ప్రతిఘటనోద్యమ రథసారథి రాయల సుభాష్‌చంద్రబోస్(రవన్న) 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ రాయల సుభాష్‌చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిపిఐ(ఎంఎల్) న్యూడె మాక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్ధాలకు పైగా ప్రజాఉద్యమంలో అలుపెరుగని కృషి చేశాడన్నారు. మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, ఐఎఫ్టీయు డివిజన్ నాయకులు కుమార్, ప్రదీప్, అఖిల, భారత రైతుకుల సంఘం(ఏఐకేఎంఎస్) డివిజన్ నాయకులు కుమార్, అశోక్, సాంబన్న, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**మహిళా దినోత్సవం హంగు ఆర్భాటాలు హామీల అమలులో చూపించాలి**

**బీర్పూర్ బి.ఆర్.ఎస్ మహిళా శాఖ**

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మహిళా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని బీఆర్ఎష్ జాగృతి అధ్యక్షురాలు మహిళ ఎమ్మెల్సీ కవితకి ఫోన్ ద్వారా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొలుముల శారద, మాజీ సర్పంచులు శీలం శిరోమణి, బోడ స్వప్న, తాటి లక్ష్మి త్ర, లు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా అట్టాసంగా మహిళా దినోత్సవం నిర్వహిస్తుందని కానీ మేనిఫెస్టోలో పొందుపరిచిన మహిళలకు ఇచ్చిన హామీలు నె ం వే ం చ డ ం లో నిరక్ష ్యం వహిస్తుందని ముందుగా మహిళలకు ఇచ్చిన హామీ లను అమలు చేసి చూపిం చాలని మేనిఫెస్టోలో పొందు పరిచిన విధంగా కళ్యాణ లక్ష్మి త్ర తో పాటు తులం బం గారం, ప్రతి 18 సంవత్సరాల నుండి మహిళలకు స్కూటీ అందిస్తామని చెప్పి ఇచ్చిన హామీ,



మహాలక్ష్మి త్ర పథకం చదువుకున్న మహిళలకు 2500 ఇస్తామని చెప్పిన హామీ ఏవైతే మేనిఫెస్టోలో పొందు పరిచి మహిళలకు హామీ ఇచ్చారో వాటిని ముం దుగా అమలుచేసి చూపించాలని మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసి తర్వాత హంగు ఆర్భా టాలతో మహిళ

# జగిత్యాల వార్త

## అనాథలైన పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జగిత్యాల సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



ఇటీవల అనారోగ్యంతో తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు వారి నలుగురు పిల్లలు అనాథలు అయ్యారు అమూల్య ఇంటర్మీ డేట్స్ చదువుతుంది ఆలేఖ్య ఎనిమిదో తరగతి అహల్య ఏడవ తరగతి హార్యాన్ యూకేజీ చదువుతున్నారు సమాచారం తెలుసుకొని జగిత్యాల జిల్లా కేంద్రం కు చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ రామగుండం కార్పొరేషన్ 33 వ డివిజన్ పరశురాం నగర్ వీధికి వెళ్లి మృతుల తోట రాజ్ కుమార్ స్వప్న దంపతుల పిల్లల చదువు కోసం పదివేల రూపాయలు అందించారు వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపినారు భవిష్యత్తులో వారి అండగా నిలుస్తూ పిల్లల చదువు పూర్తి అయ్యేవరకు ఆర్థిక సహాయం అందిస్తానని శివశంకర్ హామీ ఇచ్చారు పిల్లలకు ధైర్యం చెప్పి శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు ఇట్టి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో పిల్లల మేనత్త కళ్యాణి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అంబారీపేట శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వనభోజనాలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



పాల్గున మాసం శుద్ధ దశమి పుణ్య తిథి పురస్కరించుకొని, ఇటీవలి కాలంలో ఏర్పర చుకున్న విద్యానగర్ వివేకానంద కమిటీ సభ్యులు జిల్లా కేంద్రానికి సమీపంలోని అంబారీ పేట గ్రామ గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వనభోజనంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు భజనలు చేసి శ్రోతలను ఆకట్టుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సభ్యులందరూ ఆనందంగా గడిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది, గుట్టపైకి రోడ్ సౌకర్యం కల్పించి, గుట్ట చుట్టూ గిరి ప్రదక్షణ చేయడానికి అనువుగా రోడ్డు వేయించి సకల సదుపాయాలు కల్పించిన శ్రీ మాకునూరి జితేందర్ రావు గారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జితేందర్ రావు గారు మాట్లాడుతూ ఎన్నోవ్యయ ప్రయాస కోర్చి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దామని చెప్పారు. ఈనాటి కార్యక్రమంలో పునుగోటి సంజీవరావు, ఊర్మాచలం రఘునందన్, గుర్రం సత్యనారాయణ గౌడ్, టి.సదాచారి, బెల్లంకొండ రాజయ్య, చిలివేరి చంద్రయ్య, భారతపు రాజయ్య, వొడ్నాల రాజయ్య, పుప్పాల రాకేష్, పరంధాములు, కృష్ణారెడ్డి, కూసరి అనిల్, వెంకటేశ్వరరావు, నేరెళ్ల రాజేందర్, విశ్వకర్మ సత్సంగ్ నిర్వాహకులువంగల భాస్కరాచారి, కట్ట కాంతయ్య, తుమ్మన పల్లి సత్యనారాయణ, జూపాక తిరుపతి, తిప్పర్తి రఘు, వరాల జ్యోతి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, విద్యానగర్ సభ్యులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో పక్షులకు కాపలా కాస్తున్న ప్లాస్టిక్ కవర్లు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామంలో ఓ రైతు వినూత్నమైన ఆలోచన చేశాడు నిత్యం పొలంలో పక్షులు రాకుండా కాపలా ఉండడం కుదరకపోవడంతో పక్షుల వల్ల పంట నష్టం కలగకుండా వాడి పారేసిన ప్లాస్టిక్ కవర్లను పొలానికి బెదురులా ఏర్పాటు చేయడంతో పొలం వైపు పక్షులు రాకుండా ప్లాస్టిక్ కవర్లు కాపలా ఉన్నాయి అటువైపు వెళ్లే వారికి ఈ దృశ్యం వింత అనుభూతిని కలిగిస్తోంది ఈ రైతు యొక్క ఆలోచనకు పలువురు రైతులు ప్రశంసిస్తున్నారు

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో సూర్య సత్సంగము ప్రారంభం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం లో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము నూతనంగా సూర్య సత్సంగము ప్రారంబించారు. నూతనంగా ప్రారంబించము ఇది ఇక కొనసాగిస్తాము అని చెప్పారు ఇట్టి కార్యక్రమన్ని ఫౌండర్ చైర్మన్ వడ్లగట్ట రాజన్న గారి నేతృత్వంలో వొడ్నాల శ్రీనివాస్ మరియు బారతాల రాజసాగర్ గార్ల సంధాన కర్తలుగా నిర్వహించారు. సత్సంగం ముగిసిన తర్వాత స్వామి హారతి తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమునకు అద్యక్షులు పాల్తెపు శంకర్ మరియు వూటూరి పురుషోత్తం పల్లెర్ల ఉమాపతి తదితరులు విచ్చేసినారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త;



జగిత్యాల జిల్లా కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగామహిళా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని పలువురు మహిళలు ఒక్క చోటుకు చేరి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం జరుపుకొని ఒకరికొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

గణపురం మార్చి 09 ప్రభాతవార్త

నూతన వధూవరులను శనివారం బిఆర్ ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన రాజేశ్వర్ గౌడ్ రచనలను పరకాల లలిత కన్వెన్షన్ హాల్ జరిగిన పరకాల సన్నీ గౌడ్ సోదరి వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన శ్రీనిక అఖిల్ లను!!.. ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ త్రనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, నాయకులుఐలోని రాంచంద్రారెడ్డి, మంద అశోక్ రెడ్డి, గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్, అభి గౌడ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కాలేయ వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆద్వర్యం లో ఉచిత కాలేయ వైద్య శిబిరంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఐ ఎం ఎ అధ్యక్షులు డా.హేమంత్ డా.నవీన్ పొలవరపు డా.మన్విత మాజీ ఎ ఎం సి చైర్మెన్ దామోదర్ రావు మాజీ సర్పంచ్ ప్రభాకర్ మాజీ ఉప సర్పంచ్ మహేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మాజీ అసెంబ్లి టైగర్ మద్దికాయల ఓంకార్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

సంగెం, మార్చి 9, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, నాటి అసెంబ్లి టౌగర్ అమరుడైన కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఎంసిపిఐయు పార్టీ వరంగల్ జిల్లా డివిజన్ సమావేశం సంగెం మండలం వంజరపల్లి గ్రామంలో ఎంసిపిఐ(యు) పార్టీ సీనియర్ నాయకులు బండి బుచ్చయ్య అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, గోనె కుమారస్వామి, ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి నిరుపమానం, అనిర్వచనీయం

## బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి
## అట్టహాసంగా రామగుండం స్టార్ మహిళ గ్రాండ్ ఈవెంట్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.





స్త్రీ శక్తి నిరుపమానం, అనిర్వచనీయం అని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో రామగుండం స్టార్ మహిళ 2025 ఈవెంట్‌ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగర్, రచయిత మిట్టపల్లి సురేందర్ పాల్గొని తన ఆట పాటలతో మహిళలందరిని ఉత్తేజ పరిచారు. స్టార్ మహిళ కార్యక్రమంలో సుమారు 800 మంది మహిళలు, బాలికలు ఉత్సాహంతో పాల్గొని పోటీలలో తమ ప్రతిభను చాటారు. ఆట పాట మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ మమతానురాగాల ప్రత్యక్ష దేవత మాతృమూర్తి అని తెలిపారు. స్త్రీ అంటే త్యాగం ,ప్రేరణ ,శక్తి స్వరూపం అని కొనియాడారు. మహిళల ఓపిక సముద్రమంత, బరువు బాధ్యతలు భూదేవంత అని ప్రతి మనిషి మెతుకులో, బతుకులో అన్నపూర్ణాదేవి రూపమై, బరువు బాధ్యతలు మోస్తున్న భూదేవి అయి విరజిల్లుతున్నది అని అన్నారు. వీరపత్నిగా వీరమాతగా జేజేలందుకొనే వీరనారీ శిరోమణి అని అన్నారు. విజ్ఞత పెరిగి నాగరికత నేర్చిన తరుణాన కూడా నేటికీ మహిళలపై దాడులు జరుగుతుండడం అత్యంత బాధాకరమైన విషయమని చెమ్మగిల్లారు. చట్టాలు మరింత కఠినం కావాలని మహిళ వైపు అసభ్యతగా చూడడానికే పురుష ప్రపంచం భయపడాలి అని అన్నారు. ఓ స్త్రీ అందుకే తలెత్తి పోరాడు అన్ని రంగాల్లో విజయాన్ని సాధించు అని పిలుపునిచ్చారు. నవభారత నిర్మాణంలో మహిళల పాత్ర అపూర్వం అమోఘమని ప్రశంసించారు. ఆటల పోటీలలో స్టార్ మహిళ 2025 అవార్డును ఎన్.రమ్య గెలుచుకోగా, 10వేల రూపాయల క్యాష్ ప్రైజ్ అందజేశారు. అదేవిధంగా స్వప్న రెడ్డి 5 వేల క్యాష్ ప్రైజ్, డి.అనితకు 3వేల రూపాయల క్యాష్ ప్రైజ్ అందజేశారు. ప్రతి ఏడాది తన ఊపిరి ఉన్నంతవరకు స్టార్ మహిళ కార్యక్రమం నిర్వహిస్తానని సంధ్యారాణి తెలిపపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, జనగామ భూమయ్య, మిట్టపల్లి సతీష్, తోట కుమారస్వామి, జక్కన బాలు, ప్రవీణ్, కండె సాగర్, కొలిపాక శంకర్, పద్మ, అపర్ణ, లత తదితరులున్నారు.

## పొన్నం నోరు అదుపులో ఉంచుకో
## బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి

జూలపల్లి,ప్రభాతవార్త:



బండి సంజయ్ పై అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి అన్నారు.జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించగా, మతిభ్రమించిన పొన్నం ప్రభాకర్ పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నాడని మేధావులు గుణపాఠం చెప్పినా కూడా బుద్ది రావడం లేదని ఘాటుగా విమర్శించారు.ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఓడిపోయిన పొన్నం కరీంనగర్ ప్రజలకు మొఖం చూపెట్టలేక హుస్నాబాద్ పారిపోయాడని అలాంటి వ్యక్తి సాధారణ కార్యకర్తగా మొదలై కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగినవ్యక్తిని విమర్శించడం హాస్యాస్పదం అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్,కంకణాల జ్యోతిభస్, రంజిత్ రెడ్డి,కందుల శ్రీనివాస్, తీగల అశోక్ గౌడ్,చిలుక తిరుపతి, లక్కకుల రమేష్,గుమ్మడి శంకరయ్య,మెండే రాజయ్య,దొడ్ల రాజి రెడ్డి,కంచి శ్రీనివాస్,కొల్లూరి స్వామి,పెద్దల్ల ఐలయ్య,ఒడినాల శేఖర్,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట సచిన్ రెడ్డి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి స్వారిక హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి వెంకట సచిన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ముందుంజలో ఉన్నారని, ఇంకా భవిష్యత్తులో అన్ని రంగాల్లో మహిళలు విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు. మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి స్వారిక మాట్లాడుతూ మహిళలు ఏ విషయాల్లో కూడా భయపడకూడదని, ప్రతి విషయంలో మహిళల సమానత్వం కోసం ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కమిటీ తరపున జడ్జి సార్విక, 35 మంది మహిళ న్యాయవాదులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్, చిలకల పద్మజ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ వరలక్షి ్మ, పిపి నదిమ, ఎజిపి కొండు సౌజన్య, పాండు రంగారావు , గోశిక ప్రకాష్, సంతోష్, మహేందర్, ప్రవీణ్, మహిళా న్యాయవాదులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## 11న క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 11న కాలనీలోని శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరం ఆవరణలో మహిళల కోసం క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సమితి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థలోని మహిళా విభాగం ద్వారా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా, క్యాన్సర్ డిటెక్షన్ ప్రోగ్రాంను హైదారాబాద్‌కు చెందిన ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరానికి ఒక రోజు ముందు నేడు సోమవారం శ్రీ సత్యసాయి సేవా మందిరంలో శిబిరానికి వచ్చే వాళ్ళు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మహిళలు ఈ

## ఆర్థిక సహాయం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖనికి చెందిన సీనియర్ ఫొటో గ్రాఫర్ గూడూరు శ్యాంసుందర్ భార్య గూడూరి సుశీల దేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులను బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ 2చెర్మన్ కందుల సాగర్ విషయాన్ని తెలియజేశారు. దీంతో వెంటనే స్పందించిన సాగర్ కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తనవంతు సహాయంగా 5వేల రూపాయల చెక్‌ను ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ కందుల సాగర్ తన ఉదారతతో, తక్షణ స్పందనతో ప్రజల హృదయాలలో మరింత స్థానం సంపాదించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, ట్రస్ట్ సభ్యులు!! బండారి అమర్, ఆవునూరి సురేష్, ఎర్రోజు సాయి కృష్ణ, శనిగరపు సతీష్, ప్రేముల పవన్ తదితరులున్నారు.

## మహాసభకు తరలిన పద్మశాలి కులస్తులు

ప్రభాతవార్త ఎలిగేడు



హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించనున్న అఖిల భారతీయ పద్మశాలి మహాసభకు ఎలిగేడు మండలంలోని పద్మశాలి కుల బాంధవులు తరలి వెళ్లారు పద్మశాలి కులస్తుల్లో చైతన్యం నిండి వారిని రాజకీయ అధికారం వైపు నడిపించడానికి అఖిల భారతీయ పద్మశాలి మహాసభను నిర్వహిస్తున్నట్లు వీరు తెలిపారు

## మేంగాని చంద్రశేఖర్ కు నంది అవార్డు

సుల్తానాబాద్ ప్రభాతవార్త



జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతిలో బంగారు నంది అవార్డు తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాసరాజు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చంద్రశేఖర్ కు జాతీయ నంది అవార్డును అందించారు. చంద్రశేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతూ, ఎవరు సంప్రదించిన తనకు తోచిన పద్ధతిలో సహకరిస్తూన్నారని, ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారు దాహన సంస్కారాలు ముగించుకొని వచ్చేసరికి వారి ఇంటికి భోజనాలు అందించడం తదితర సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డును అందించారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎలిగేడు ప్రభాతవార్త



ఎలిగేడు జడ్పీసెస్ పాఠశాలలోని 1991 10వ తరగతి బ్యాచ్కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం కరీంనగర్ లోని శ్రీ లక్షీ ్మ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు 24 సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి మిత్రులు అందరూ కలుసుకొని ఆత్మీయంగా కుటుంబ సభ్యులతో గడిపారు తమకు విద్యను నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో 1990 91 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# రాజకీయంగా మాట్లాడితే.. వ్యక్తిగతంగా మాట్లాడతావా..

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని
- కాంగ్రెస్ నాయకుల కృషితోనే సర్పంచ్ గా గెలిచావు
- మహేందర్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకోం



**తంగళ్ళపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నేతలు శనివారం రోజున బిఆర్ఎస్ నేత మాట్ల మధు చేసిన ఆరోపణలపై తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల కృషితోనే సర్పంచ్ గా గెలిచిన విషయం మరిచిపోయి అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నావని ఫైర్ అయ్యారు. సర్పంచ్ గా గెలిపియ్యండి మహాప్రభో మా నాయకుడు దగ్గరికి వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దళితుల పట్ల ప్రేముంటే దళిత, గిరిజనుల కోసం కొట్లాడు కానీ కులాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం నీతిమాలిన చర్య అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ తో మరోదళితులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతావా అని మండిపడ్డారు. కేకే మహేందర్ రెడ్డి తెలంగాణా ఉద్య మంలో పాల్గొన్న ప్పుడు నువ్వెక్కడున్నావో తెలుసా అన్నారు రాజకీయంగా మాట్లాడితే, వ్యక్తిగతంగా మాట్లడుతవా అదేనా నువ్వు చదివినా చదువు అన్నారు. కేకే మహేందర్ రెడ్డి పై మరోసారి విమర్శలు చేస్తే సిరిసిల్ల అంబేద్కర్ దగ్గర బట్టలిప్పి గాడిద మీద ఊరేగిస్తం అని అన్నారు. 15 సంవత్సరాల నా క్రియాశీలక రాజకీయ జీవితంలో ఎవ్వరినీ ఓ మాట కూడా అనలేదు అన్నారు. ఓడిపోయిన కూడా ప్రజలకు అందుబాటులో ఉండి పోరాడాలని చెప్పిన గొప్ప నాయకుడు కేకే అని అన్నారు. దళిత బిడ్డ సర్పంచ్ అయిండు ప్రజల మన్నలను పొందుతాడు అనుకున్నాం కానీ ఇలా దిగజారుడు రాజకీయం చేస్తావని అనుకోలేదు అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దళిత, గిరిజనుల మీద అనేక దాడులు జరుగుతే ఏం చేశావని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి గురించి మాట్లాడితే గొప్పోనివి అయిపోతావా అని అన్నారు. విద్యార్థి నాయకుడిగ 2001 నుండి తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొని ప్రజల పక్షాన నిలబడి వ్యక్తిని నేను అని తెలిపారు. ప్రతిపక్ష నాయకులను ఎల్లారెడిపేట స్టేషన్ లో ఉంచితే సీసీ పుటే జీలు బంజేసి గుండా గురి చేసింది మీ బిఆర్ఎస్ నాయకులే కదా అని అన్నారు. మండేపల్లి గ్రామంలో అక్రమంగా భూమిని ఆక్రమించు కున్నవని అంటావా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు అని అన్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్ తొ నా జాగ ఆక్రమించుకున్న వారితో కోర్టు పరంగా కోట్లాడుతున్న అని స్పష్టం చేశారు. నా కుటుంబ చరిత్ర తెలవక మాట్లాడు తున్నావు తెలుసుకో అని అన్నారు. నాలుక అదుపులో పెట్టుకో లేదంటే చిరెస్తం అని అన్నారు. భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మీ నాయకుడు కేటీఆర్ బాధ్యత వహించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, లింగాల భూపతి, నెరల్లా నరసింగం గౌడ్, మునిగేలా రాజు, కట్కం రాజు, భైరినేని రాము, జూపల్లి రాజేశ్వరరావు, పొన్నాల పరుశురాం, ఆరేపల్లి బాలు, ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇటుకల మహేందర్, చుక్క రాజశేఖర్, గుగ్గిళ్ళ భరత్, ప్రశాంత్, లక్ష్మి మ్రరాజం, గణేష్, లక్ష్మణ్, ముక్క వాసు, బండి పరుశురాం, చెన్నమనేని ప్రశాంత్, సుద్దాల శ్రీనివాస్, ఎండి ఇక్బాల్, మాధవరెడ్డి, బాలసాని శ్రీను, చిలుక శ్రీను, గణాది కిషన్, తదితరులు పాల్గొన్నారు..

## స్వంత ఖర్చులతో బోర్ మోటార్ కు మరమ్మత్తులు

**సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:**



సిరిసిల్ల పట్టణంలోని 36 వ వార్డు సుందరయ్య నగర్ సిక్కువాడలో నీటిబోరు మోటార్ పని చేయక నీటి కొరత ఉందని తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు స్వంత ఖర్చు 6,000 రూపాయలు వెచ్చించి ఆ బోరు మోటార్ కు మరమ్మతులు చేయించి వార్డు ప్రజలకు దాహార్తిని తీర్చారు. ఎండాకాలంలో నీటి కొరతతో ఎవరూ ఇబ్బంది పడద్దని అవసరమైతే నీటి ట్యాన్కర్ ద్వారా సరఫరా చేస్తానని తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటిని వృథా చేయవద్దని కోరారు .

## వీర్నపల్లి మోడల్ స్కూల్ ఆన్లైన్ దరఖాస్తుల గడవు పొడిగింపు

**-దరఖాస్తుల చివరి తేది మార్చి 20**

**-ప్రవేశ పరీక్ష తేది ఏప్రిల్ 13**

**వీర్నపల్లి ప్రభాత వార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో గల తెలంగాణ మోడల్ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి 6 వ తరగతి లో 100 సీట్లు, 7 తరగతి నుండి 10 వ తరగతిలో మిగిలిన సిట్లకు ప్రవేశ పరీక్ష ఆన్లైన్ దరఖాస్తుల గడువు తేదీని మార్చి 202025 వరకు పొడిగిస్తూ పరీక్ష తేదీని ఏప్రిల్ 13వరకు పొడిగించినట్టు ప్రిన్సిపాల్ ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు

## ఘనంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండల కేంద్రములో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్ స్టాండ్ ఆవరణలో ముందుగా కేకు కట్ చేశారు . అనంతరం పండ్లు పంపిణీ చేశారు. అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి వేణు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదుల్ ,రఘు , వెంకన్న ,నర్సయ్య ,అనిల్ భాస్కర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మండములోని గాలిపెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 1986 -87 సంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు కలిశారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలను చేరుకున్నందుకు గౌరవంగా ఉందని అన్నారు. గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గతములో విద్యనందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు.

# సిరిసిల్ల వార్త

## అన్నదాతల హర్షం.. సీఎం రేవంత్, కెకెల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు

**తంగళ్ళపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం నరసింహుల పల్లె గ్రామ రైతులు మాజీ ఎంపిటిసి భైరి నేని రాము ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. రంగనాయక సాగర్ నీళ్ల తో చెరువు నిండి మత్తడి దుంకుతున్న సందర్భంగా అన్నదాతలు చెరువు దగ్గర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ విఠలపూర్ కెనాల్ ( ఎల్ఎం 5 )నుండి దాచారం ఆముదాలకుంట చెరువు, చిన్న లింగాపూర్ చెరువు, నరసింహులపల్లి చెరువు నుండి సోమయ్య చెరువు కు నీళ్లు రావడానికి శాశ్వత పరిష్కారం చూపిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నీళ్లు రావాలని గత కొంత కాలంగా ఆయా గ్రామాల రైతులు కోరుకుంటున్నామని ఇది మహేందర్ రెడ్డి కృషితో సకారమైంది అని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పరిష్కారంకానీ సమస్యకు కేకే మహేందర్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపారని తెలిపారు. విఠలపూర్ కు చెందిన రైతులు భూమి నష్టపోతున్నారని మహేందర్ రెడ్డి తెలుసుకొని నష్టపోతున్న రైతులకు జిల్లా కలెక్టర్ ద్వారా నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి కాలువ తీయడం ద్వారా ఇది సాధ్యమైందన్నారు. దీంతో దాచారం, చిన్నలింగపూర్, నరసింహులపల్లి, బాలుమల్లుపల్లె గ్రామాలలో ఉన్న సుమారు 2500 ఎకరాల పంటలు ఎండిపోకుండా మంచిగా పండుతాయి అని సంబరపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భైరి నేని రాము, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## అలయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలి

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



అలయన్స్ క్లబ్ సేవలు మండలములో విస్తరించాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రములోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శవ పేటికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యవసర సమయంలో మనిషి మరణిస్తే శవ పేటిక ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. మనసేవే మాధవ సేవా అనే ఆలోచనతో ఇంత చక్కటిని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అలయన్స్ క్లబ్ కు అభినందనలు తెలిపారు. అనంతరం అలయన్స్ క్లబ్ సభ్యులకు సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ కవ్వంపల్లి అనురాధ, మండల అధ్యక్షులు అల్లాడి ఆనంద్ శర్మ, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, పీ. ఆర్.వో బండారి నర్సయ్య, ఎం. రాజు, సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బ్రిటీష్ చెర నుంచి విడిపించేందుకు గొప్ప పోరాటం చేసిన యోధుడు అల్లూరి

- మహనీయుల ఆశయ సాధన కోసం పాటు పడదాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కనగర్తిలో అల్లూరి సీతారామరాజు ఆవిష్కరణ

కొనరావుపేట, ప్రభాతవార్త.





బ్రిటీష్ పాలనలో మగ్గుతున్న భారత దేశాన్ని తెల్లదొరల చెర నుంచి విడిపించడానికి పోరాటం చేసిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో వృద్ధుల, వికలాంగుల, వింతువుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చౌడమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కాలంలో విప్లవ ఉద్యమంతోని బ్రిటీష్ పాలకులపై తిరగబడ్డ యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. యువత జీవితంలో ముందుకు వెళ్లాలంటే ఇలాంటి మహనీయులను తలుచుకోవాలని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కోసం పాటు పడదామని పిలుపునిచ్చారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజక వర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తన సాయశక్తుల పని చేస్తున్నానని అన్నారు. మర్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్లను, లచ్చపేట తండా రిజర్వాయర్ కాలువ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఇవి రైతులకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. కొనరావుపేట మండల పరిధిలో బ్రిడ్జీలు త్వరలోనే చేపడుతామని, పార్టీలకు అతీతంగా ప్రజలు ఇచ్చే సలహాలు, సూచనలను పాటిస్తూ అభివృద్ధిలో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ భూమి రెడ్డి, మాజీ సెస్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు, చార్వాక వృద్ధుల సంఘం నాయకులు మంద రాజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి, మండల అధ్యక్షులు బాలాజీ, మాజీ జడ్పిటిసిలు పల్లం అన్నపూర్ణ, గొట్టె రుక్మిణి, వివిధ పార్టీల నాయకులు, తదితరులున్నారు.

# స్వామివారి కల్యాణం స్థల మార్పిడి భక్తుల సౌకర్యం కోసమే

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి-ప్రభాతవార్త:



దేవుడి పేరుతో రాజకీయం చేయడం తనకు ఇష్టం ఉండదని, బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న స్వామివారి కళ్యాణం స్థలాన్ని మార్పిడి చేయడం భక్తుల సౌకర్యం కోసమేనని ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని బ్రాహ్మణ సంఘం భవనంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో స్వామివారి కళ్యాణం ప్రతి సంవత్సరం శేషప్ప కళావేదికను పైననే నిర్వహిస్తున్నారని, భక్తుల తాకిడితో కొంతమంది భక్తులకు స్వామివారిని దర్శించుకునే అవకాశం లేకుండా పోతుందని దానిని దృష్టిలో ఉంచుకొని స్వామివారి కల్యాణాన్ని బ్రాహ్మణ సంఘ భవనం పక్కన గల స్థలంలో నిర్వహించాలని అర్చకులు, వేద పండితుల దృష్టికి తీసుకోవడం జరిగిందని వారి సలహాలతోనే కళ్యాణ స్థలాన్ని మార్పిడి చేయడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో దేవస్థానం పాలక మండలి సభ్యులు స్వామివారి కల్యాణ స్థలాన్ని మార్పిడి చేయాలని తీర్మానం సైతం చేశారని , అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ అట్టి నిర్ణయాన్ని అమలు చేయలేదని పేర్కొన్నారు. స్థల మార్పిడి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి ముందుగానే తీసుకెళ్లడం జరిగిందని, ఈనెల 5న రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికారికంగా స్వామివారి కల్యాణాన్ని బయట స్థలంలో నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. కళ్యాణ స్థలం మార్పిడి తన సొంత నిర్ణయం కాదని, వేద పండితుల సూచన మేరకే నిర్ణయించడం జరిగిందని ఇట్టి విషయంలో రాజకీయాలు చేయడం సమంజసం కాదని అన్నారు. బ్రహ్మోత్సవాల అనంతరం కళ్యాణం నిర్వహించిన స్థలంలో తన సొంత ఖర్చులతో తలం చుట్టూ కంచె వేయిస్తానని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్ ,చీపిరిశెట్టి రాజేష్, గంజాయిల చంద్రకాంత్, అప్పం తిరుపతి పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన కొనరావుపేట విద్యార్థులు

కొనరావుపేట, ప్రభాతవార్త.




పెద్దపల్లి జిల్లా కేంద్రంలో షావెలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఫస్ట్ జాతీయ స్థాయి ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో కొనరావుపేట మండలానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో పాల్గొన్న మండలానికి చెందిన పలువురు విద్యార్థినీలు బంగారు పతకాలను సాధించినట్లు ఇన్స్ట్రక్టర్ మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కనగర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బావుసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు బంగారు పతకాలు సాధించారు. టీమ్ కటా విభాగంలో కనగర్తి పాఠశాలకు చెందిన పల్లవి, శరణ్య, రుచిత, వైష్ణవి, రేష్మ, నిత్య, రచన, నక్షత్ర, వర్షలు బంగారు పతకాలు సాధించగా, ఇండివిజువల్ కటా విభాగంలో బావుసాయిపేటకు చెందిన గంగాదేవి, హర్షినీలు బంగారు పతకకాలు సాధించినట్లు వివరించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, చంద్రశేఖర్, సింగల్ విండో వైస్ చైర్మన్ భూమిరెడ్డిలు అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్, కోరుట్ల మాజీ శాసనసభ్యులు విద్యాసాగర్ రావు మనవడు వివాహం శాసనమండలి సభ్యులు భాను ప్రసాద్ కుమార్తెతో వివాహం జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మాజీ మంత్రివర్యులు జి రాజేశం గౌడ్ కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ రాజ్యసభ సభ్యులు దామోద రావు మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ పబ్లిక్ కమిషన్ సభ్యులు రవీందర్ రావు పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు మరియు బంధుమిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



# ప్రమాదాలకు నిలయంగా మారిన బిట్టుపల్లి గ్రామ మూలమలుపు

**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**సూచిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ లేక ఇబ్బందులు**

మంథనిరూరల్ ప్రభాతవార్త:







మంథని నుండి ఖమ్మం పల్లికి వెళ్లే ప్రధాన రహదారి పైన ఉన్న బిట్టుపల్లి గ్రామం రహదారులు బాగుంటేనే మార్గం లో ప్రయాణం సాఫీగా సాగుతుంది మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామ మూలమలుపు వద్ద అనేక ప్రమా దాలు జరుగుతున్న అధికారులు ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం మూలంగా ఈ ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. నిత్యం ఈ రహదారి వెంట తాడిచెర్ల, మల్లారం, పెద్ద తుండ్ల, ఖమ్మం పల్లి,సీతం పల్లె,ధర్మారం, బిట్టుపల్లి, గ్రామాల ప్రజలు నిత్య ఈ రహదారి వెంట ప్రయాణిస్తుంటారు. వారిలో చాలామంది ప్రమాదాల బారిన పడుతూనే ఉన్నారు. మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారి. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. మూలమలుపు గుర్తించని వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో పాటు స్పీడ్ బ్రేకర్స్ కూడా లేక పోవటం తో బిట్టుపల్లి గ్రామ మూల మలుపుపై ప్రయాణించే వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. 2021 నవంబర్ 14 న ఇసుక లారీ ఢీకొని ఇదే మూల మలుపు వద్ద దర్గుల రాజమల్లు, చిలివేరి గట్టయ్య, ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం జరిగింది. అదే విధంగా గత గురువారం బైక్ పై వస్తుండగా చెట్టును ఢీకొని ఉదయ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది ఇన్ని ప్రమాదాలు జరిగిన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ బారికెట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులను అభినందించిన డీఈవో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ మన చుట్టూ ఉన్న ప్రపంచంలో సైన్స్ అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ కు 165 పరిశోధన పత్రాలు రాగా అందులో 31 పరిశోధన పత్రాలు ఎంపిక కావడం జరిగింది. ఈ సెమినార్ కు జగిత్యాల జిల్లా నుండి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపిక కావడం జరిగింది. బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, రాయికల్ మండలం కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ మొఖీయొద్దీన్ లు ఎస్సీ ఈఆర్ టీ హైదరాబాద్ నందు వారు రూపొందించిన పరిశోధన పత్రాలు ప్రదర్శించగా, వారిని శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి రాము గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, పీ ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి మరియు మల్లాపూర్ ఎంఈవో దామోదర్ రెడ్డి, వెల్గొండ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, తుంగూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పీ ఆర్ టీ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుగుణాకర్, పీ ఆర్ టీ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మకంటి శ్రీనివాస్, బీర్ పూర్ మండల పీ ఆర్ టీ యూ అధ్యక్షులు సంగ కుమార్ పాల్గొన్నారు.



# అధికారులే అమ్మానాన్నయ్యారుఅంగరంగ వైభవంగా అనాథ యువతి వివాహం

## కరీంనగర్ కళాభారతిలో పెళ్లి జరిపించిన కలెక్టర్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

అదొక వైభవోపేతంగా జరిగిన ఘట్టం.. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వివాహ వేడుక.. ఈ వేడుకకు కరీంనగర్ లోని కళాభారతి ఆడిటోరియం వేదిక అయింది. ఈ పెండ్లికి పెద్దలుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దలుగా వ్యవహరించారు. ఈ వివాహ వేడుకకు ఒక ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సధనంలో పెరిగిన ఓ అనాథ యువతికి ఆదివారం కరీంనగర్ కళాభారతిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. ఆ యువతికి తల్లిదండ్రులు లేరు. అనాథ అయినా ఎలాంటి లోటు రాకుండా అధికారులే అమ్మానాన్న అయ్యారు. తల్లిదండ్రుల బాధ్యతలు నిర్వర్తించారు జిల్లా కలెక్టర్. ఆమెకు కలెక్టర్, ఎమ్మెల్యే సత్యనారాయణ, అధికారులందరూ పెద్దదిక్కుగా నిలిచారు. ఏ యువతికి కూడా జరగని విధంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించి కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేము తోడుగా నిలుస్తామనే భరోసాను కల్పించారు. అనాథలు ఎవరు కూడా ఎవరూ లేరనే బాధ పెట్టుకోవద్దని నిరూపించారు. వివరాల్లోకి వెళితే తల్లిదండ్రులు లేకపోవడంతో 2017లో పూజ (మోనిక)ను కరీంనగర్ బాలసదనంలో చేర్పించారు. అక్కడ అధికారులు ఆమెకు చదువు చెప్పించడంతోపాటు ఆలనాపాలన చూశారు. ఇంటర్ తర్వాత ఎంపీహెచ్ డబ్ల్యూ కోర్సు చేసి ఇంటర్న్షిప్ చేస్తుండగా పెద్దపెల్లి జిల్లా మంథనికి చెందిన సాయి తేజతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ విషయం యువతి అధికారులకు చెప్పడంతో .. యువకుడితో మాట్లాడగా పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. కుటుంబసభ్యులు అంగీకరించడంతో మహిళ, శిశు సంక్షేమశాఖ అధికారులు పెళ్లి నిశ్చయించారు.అధికారులే పెళ్లి పెద్దలుగా మారి అన్ని పనులు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ పెళ్లికి వచ్చే అతిథులకు భోజనం ఏర్పాటు చేసి పెద్ద మనసు చాటుకున్నారు.కలెక్టర్ పమేలా సత్పతి దంపతులను ఆశీర్వదించి.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తాను స్వయంగా రాసిన లెటర్ ను వధూవరులకు అందించారు. అదేవిధంగా మోనిక వివాహానికి జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, జిల్లా యంత్రాంగం, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, ఎన్జీవో నాయకులు వివిధ శాఖల అధికారులు అందరూ సహాయం అందించారు. అందరూ కలిసి మోనిక వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేమున్నామనే భరోసా కల్పించారు అధికారులు. .

**.వివాహం చేయడం ఆనందంగా ఉంది:..**

కలెక్టర్ పమేలా సత్పతిఅనాథ యువతి మోనికకు జిల్లా యంత్రాంగం తరఫున తన ఆధ్వర్యంలో వివాహం జరిపించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మోనికకు ముగ్గురు చెల్లెలు ఉన్నారని, వాళ్లకు అమ్మ నాన్న లేరని కలెక్టర్ తెలిపారు. మోనిక నర్సింగ్ వరకు చదివి ప్రయోజకురాలుగా మారిందని, ఆమెను మరింత ఉన్నత చదువులు చదివించాలని సాయి తేజ, వారి కుటుంబ సభ్యులకు రిక్వెస్ట్ చేశామని తెలిపారు. మోనిక చెల్లెలు కూడా బాగా చదివించాలని కోరామని పేర్కొన్నారు. వారు కూడా తమ రిక్వెస్ట్ కు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మోనిక చెల్లెలను బాగా చదివించాలని మోనికకు సాయి తేజకు చెప్పామన్నారు. వివాహ వేడుకకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సైతం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు టిఎన్జీవోలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సాయం అందించారన్నారు. అనాథలు ఎవరూ బాధపడవద్దని వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని, ఆపదలో ఉన్న మనిషికి మనిషిగా ప్రేమతో సహాయం చేయడం గొప్పతనం అన్నారు. మోనిక కుటుంబానికి సైతం నిరంతరం ఉండగా ఉంటామని, అనాధలకు దారి చూపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అందుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు.

**అనాథలకు పెద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి:**

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అనాతలకు పెద్దన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అనాధలు ఎవరు లేరని బెంగ పెట్టుకోవద్దని, ప్రభుత్వం నిరంతరం తోడుగా ఉంటుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక అనాథ యువతికి వివాహం ప్రభుత్వా నిధులు, దాతల సహకారంతో జరిపించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనాధలకు అండగా నిలుస్తాననే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. అనాథలు ఎవరు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. నిన్ననే మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి మహిళల సంక్షేమానికి అనేక ప్రణాళికలు పాలసీల రూపొందించాలని ఎమ్మెల్యే గుర్తు చేశారు.వివాహానికిసహకరించిన వారందరికీ కృతజ్ఞతలు:జిల్లా సంక్షేమ అధికారి సబిత..ఏ ఆడపిల్లకు జరగని విధంగా మోనిక వివాహం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి సబిత ఆన్నారు. జిల్లా కలెక్టర్ దగ్గరుండి తల్లితండ్రుల బాధ్యతను నెరవేర్చరని తెలిపారు. వివాహ వేడుకకు జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, టీఎన్జీవో ప్రతినిధులు, గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, డాక్టర్లు వివిధ శాఖల అధికారులు, అనేకమంది ఆర్థిక సాయం అందించారన్నారు. అందరికీ జరిపించినట్లు సంప్రదాయపద్ధంగా హల్దీ ఫంక్షన్, మెహందీ ఫంక్షన్, కళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. మోనికకు తల్లిదండ్రులు అందించిన విధంగానే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందరం కలిసి వస్తువులు అందించామని చెప్పారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కళ్యాణానికి వచ్చిన అతిథులకు భోజన ఏర్పాట్లు చేశారని తెలిపారు. తమ శాఖ ఆధ్వర్యంలో మోనిక వివాహం జరిపించడం ఆనందంగా ఉందని జిల్లా సంక్షేమ అధికారి సబిత ఆన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీఓ పర్వీన్,స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు శోభారాణి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, సిడిపివోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## సిపి గా గౌస్ ఆలం బాధ్యతల స్వీకరణ

*కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:*



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ ఆదివారం భాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న గౌస్ ఆలం కు కరీంనగర్ కమిషనర్ గా అవకాశం కల్పించారు. బాధ్యతల స్వీకరణకు కరీంనగర్ కు వచ్చిన గౌస్ ఆలం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా ఉన్న అభిషేక్ మొహంతి ను పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనరేట్ లోని నేరాలు , శాంతి భద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన పోలీసు కమీషనర్ కు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం కమిషనరేట్ లోని పోలీస్ అధికారులు నూతన పోలీసు కమీషనర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం నూతన సీపీ గౌస్ ఆలం లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సిపి మీడియా కు ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా నేరాల నియంత్రణ పై ప్రధాన దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలు కాపాడటం, రోడ్డు భద్రత, ఉల్లంఘనల నివారణ, పట్టణ పోలీసింగ్పై దృష్టి సారించడం, పౌరఆధారిత పోలీసింగ్ సేవలు , ప్రజా భద్రతా సమస్యలు పరిష్కరించుట కోసం కృషి చేస్తామన్నారు. పోలీసింగ్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్షి ్మ నారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ కమిషనరేట్ లోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు,ఆర్ ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పద్మశాలి ఐఖ్యత మీటింగ్ కు
## హైదరాబాద్ తరలిన పద్మశాలీలు

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

ఆదివారం రోజున హైదరాబాదులో జరిగే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఐక్యత మీటింగ్ కు చిగురుమామిడి మండలం నుండి పద్మశాలి కులస్తులు ఆయా గ్రామాల నుండి దాదాపు 150 మంది, వివిధ బస్సులలో బయలుదేరి హైదరాబాదులో జరిగే పద్మశాలి ఐక్యత మీటింగుకు తరలి వెళ్లడం జరిగినట్లు తెలిపారు. మా యొక్క హక్కుల సాధన కొరకు రాబోయే స్థానిక ఎలక్షన్లలతో బాటు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానాల్లో పద్మశాలలీలకు టికెట్ కేటాయించాలని ఆదివారం రోజున జరిగే రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి పద్మశాలి ముద్దుబిడ్డలు బయలుదేరి పోవడం జరిగిందని చిగురుమామిడి మండల పద్మశాలి సంఘ అధ్యక్షులు వంగర మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి మంచికట్ల కనకయ్యలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామశాఖల అధ్యక్షులు బిక్షపతి, రవీందర్, భాస్కర్, తిరుపతి, శేఖర్, రాజేశం, వెంకటేశం, రవి, కోశాధికారి ఎన్నం వెంకటేశం, యూత్ అధ్యక్షుడు వెంకటేశం, గ్రామాల సభ్యులు హైదరాబాద్ బయలుదేరిపోవడం జరిగినట్లు వారు తెలిపారు.

## రెనే హాస్పిటల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

### ముఖ్య అతిథిగా సినీ నటి లహరి షారి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కరీంనగర్ రెనే హాస్పిటల్ ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిగ్ బాస్ 5 కంటెస్టెంట్ సినీనటి ఎంటర్ప్యానర్, సోషల్ యాక్టివిస్ట్, లహరి షారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యల పట్ల సరైన అవగాహన కలిగి ఉండి దృఢమైన ఆలోచన విధానంతో వాటిని ఎదుర్కోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను సానుకూల దృక్పథంతో పరిష్కరించే దిశగా ప్రతి మహిళ ఆలోచన చేయాలని ప్రతి చిన్న విషయానికి కృంగిపోకుండా నేను మహిళను నాతో ఏమీ కాదు అన్న ఆత్మ న్యూనతా భావాన్ని విడిచిపెట్టి మహిళా అంటే పురుషుని కంటే ఎందులోనూ తక్కువ కాదు అన్న ధైర్యంతో ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో రజనీ సంతాన సాఫల్య కేంద్రం చైర్మన్,రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజిని ప్రియదర్శిని మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని తెలిపారు. ఆరోగ్యపరంగా కూడా స్త్రీలు పురుషుల కంటే ఎంతో మెరుగని కాబట్టి వారు ఎదుర్కొనే సమస్యలకు దీటుగా సమాధానం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ మా సంస్థలో పనిచేసే ఉద్యోగుల్లో సింహభాగం మహిళలే ఉన్నారని వైద్య రంగంలో రోగుల సేవలో స్త్రీల పాత్ర ఎంతో ప్రత్యేకమని అన్నారు. ఈరోజు వైద్యరంగంలో వైద్య విద్యార్థుల్లో చాలావరకు స్త్రీలే ముందున్నారని అన్నారు. వైద్యరంగం అంటేనే నర్సింగ్ అని నర్సింగ్ విభాగం అనేది మహిళలు లేకుండా ఊహించడం అనేది అసాధ్యమని వారు అన్నారు రోగుల సేవలలో స్త్రీల పాత్ర తల్లి లాంటిదని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్లో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ మహిళ దినోత్సవం లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర చారి, డీన్ సీనియర్ అనస్థీషియా వైద్య నిపుణులు డాక్టర్ మునిష్, డా. కృష్ణారెడ్డి డా.లతీష్ రెడ్డి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ దినకర్ తాటిమట్ల, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, బయో మెడికల్ ఇంజనీర్ రతన్, హాస్పిటల్ మేనేజర్ ప్రఫుల్, నర్సింగ్ సూపరింటెండెంట్ సంప్రీతి, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు



# డ్రైనేజీ గోడల ధ్వంసం పరిశీలించిన అధికారులు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో నాలుగు రోడ్ల విస్తరణలో భాగంగా ఇరువైపులా డ్రైనేజీ మురికి కాలువ నిర్మాణం చేపట్టారు. మురికి కాలువ



పక్కన గల మండల కేంద్రానికి చెందిన ఖమ్మంపాటి రమేష్, శ్రీనివాస్ లు తమ దుకాణానికి దారి ఇబ్బందిగా ఉందని ధ్వంసం చేయడంతో ఫిర్యాదును అందుకున్న రోడ్డు భవనాల సిబ్బంది పరిశీలించి వ్యాపారులతో వాగ్వాదానికి దిగి తిరిగి నిర్మించాలని ఆదేశించారు. అంతేకాకుండా దీని పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై ఎస్ఐ ని వివరణ కోరగా స్పందించలేదు. కాగా వ్యాపారులు ధ్వంసం చేసిన గోడలను తిరిగి నిర్మిస్తామని అధికారులకు హామీ ఇచ్చారు.

# పదవి విరమణ పొందిన రవీందర్ కు ఉత్తమ సేవా పురస్కారం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

కండక్టర్ గా పదవి విరమణ పొందిన ఆర్కాల రవీందర్ కు జాతీయ



ఉత్తమ సేవ పురస్కారం సామాజికవేత్త, మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ జాతీయ అధ్యక్షులు, ప్రజాకవి, తత్వవేత్త నాగుల సత్యం గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ రవీందర్ కు శాలువా, పురస్కారాన్ని అందజేశారు. సామాజిక సేవను కొనసాగించిన రవీందర్ మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుండా శ్రీపాల్ గౌడ్, సభ్యులు దేశబోయిన రవీందర్, సురేందర్, శంకర్, కోటి, భూమయ్య పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణురాలు (యూరాలజిస్ట్) డాక్టర్ గీతాంజలి నరేష్ చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 13 కిడ్నీ డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రానున్న వేసవిలో అందరూ ఎండలలో ఎక్కువగా తిరగడం వలన శరీరం డీహైడ్రేట్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కాబట్టి పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ వేసవిలో శీతల పానీయాలు కాకుండా కొబ్బరి నీళ్లు నిమ్మరసం లాంటివి సేవించాలని అన్నారు. అనంతరం మేనేజ్మెంట్ ఎల్క దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత మెగా శిబిరంలో ఉచిత కన్సల్టెన్సీ తో పాటు కిడ్నీలను, కిడ్నీలో రాళ్లను పరీక్షించే స్కానింగ్, సిరం క్రియాటిన్ (కిడ్నీ యొక్క పనితీరు పరీక్షించే పరీక్ష), మూత్ర పరీక్షలతో పాటు పలు ఉచిత సేవలు కల్పించినట్లు తెలిపారు.



# హైదరాబాద్ మహాసభకు బయలుదేరిన పద్మశాలీలు

## -- సభకు వెళ్లే బస్సులను ప్రారంభించిన మేయర్ గుండు సుధారాణి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

అఖిల భారత పద్మశాలి 17వ మహాసభ, తెలంగాణ ప్రాంత 8 మహాసభ హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆదివారం జరుగుతున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వందలాది ఆర్టీసీ బస్సులు, వాహనాల్లో పద్మశాలి కులస్తులు, సంఘ నాయకులు తరలి వెళ్లారు. హన్మకొండ, వరంగల్ జిల్లాల నుండి పద్మశాలి కులస్తులు గ్రామ గ్రామాల నుండి కమలాపూర్ మండలం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. జై



పద్మశాలి, జై మార్కండేయ నినాదాలతో నినాదించిన పద్మశాలి కులస్తులు ఉదయాన్నే హైదరాబాద్ మహాసభకు బయలుదేరారు. సభకు వెళ్లే బస్సులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖతో పాటు పలువురు మంత్రులు హాజరవుతుండగా సభలో పద్మశాలీల భవిష్యత్తు రాజకీయాలు, చేనేత కార్మికుల సమస్యలు, ఇతర అంశాలపై పద్మశాలి సంఘ నాయకులు మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శులు వైద్యం రాజగోపాల్, తవుటం రవీందర్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు బచ్చు ఆనందం, ఆడెపు రవీందర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు కేదాసి వెంకటేశ్వర్లు, కందికట్ల ప్రశాంత్, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, సత్తూరి సంతోష్, తుమ్మ శోభన్ బాబు, మార్గం బిక్షపతి, మెండు రమేష్, గోలి రవి, జిల్లా, మండలాల నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ దీవెనలుండాలి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

నియోజకవర్గ ప్రజలకు పెద్దమ్మ తల్లి దీవెనలు ఉండాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ వేడుకున్నారు. తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపెల్లి గ్రామంలో ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజులతో పాటు గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలకగా, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మతల్లి దీవెనలు మానకొండూర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామక్రిష్ణ రావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకనందం, పొన్నం అనిల్ గౌడ్, పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, బోయిని కొమురయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గీకురు మల్లయ్య, కొలకానీ సాయిలు, బీనేపల్లి శ్రీనివాస్, కోలకాని మల్లేష్, కొలకాని రాజయ్య, నార్ల అశోక్, గుర్రం జగదీష్, కోలిపాక రాజమోళి, గుంటీ కిష్టయ్య, గుర్రాల వెంకటి, బీనపల్లి బాలయ్య, నాంపల్లి శంకర్, బౌత్ గంగాధర్,నాంపల్లి చంద్రమోళి, కామెర సంపత్,పార్నంది సంపత్, బీనపల్లి మొండయ్య, కొలిపాక స్వామి,సుదగోని సదయ్య, దరిపల్లి వేణు కుమార్, బినపల్లి సంపత్, నాంపల్లి శ్రీనివాస్, సుదగోని ఆంజనేయులు, నాంపల్లి శ్రీకాంత్, కామెర సంపత్, పొతుగంటి సంపత్, గుంటీ రాములు,సానగొండ సది,, కోలకానీ కనకయ్య, గీకు రాములు, అల్వాల కనకరాజేశం, బీనపల్లి రాజమల్లు,ముదిరాజ్ కుల సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు



హుజూరాబాద వార్త



# 50 వేలు విరాళం అందించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త..**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి లోని!! శ్రీ లక్షి మ్మచేన్నకేశవ స్వామి!! ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ నాయకులు



తిమ్మాపూర్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు 51,116/ రూపాయల విరాళాన్ని అందజేశారు. శ్రీ లక్షి మ్మ చెన్నకేశవ స్వామి మూలవిరాట్ విగ్రహ జీర్ణోద్ధరణ భాగంగా త్వరలో నూతనంగా నవగ్రహాలు,ధ్వజస్తంభం ప్రతిష్టాపన నిమిత్త పనులు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుమ్మనపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పురాతన ఆలయ విశిష్టతను స్థానికులు!! వివరించగా.. స్పందించిన ఆయన వెంటనే ఆలయానికి 51,116/ రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. అలాగే మాజీ ఎంపీపీ!! సుధగోని శారద లక్ష్మీ మ్మనారాయణ గౌడ్ నవగ్రహాలను అందజేశారు.అంతకుముందు గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ అధ్యక్షులు,గీకూరు మల్లయ్య , ముదిరాజ్ కులస్తులు మరియు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మున్నూరు గోవిందరావు, మల్లాపూర్ వెంకట్ రెడ్డి పోలు రాము, రమేష్ ,సుధగోని ఆంజనేయులు గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ద్నుర్గ మదనయ్య పార్నంది దుర్గయ్య జేజెల సంపత్,నాంపల్లి ఆంజనేయులు,రావుల శ్రీనివాస్ గౌడ్,రావుల శంకర్ గౌడ్, బినపల్లి రాజయ్య , కొలిపాక స్వామి పార్నంది జలపతి, కొయ్యడ శ్రీనివాస్ ,రావుల కృష్ణ గౌడ్, గుంటి మధుకర్ ,సానగొండ సంపత్,సుదగోని!!పరశురాములు ,!!బాణాల శ్రీకాంత్ దామ వెంకన్న, సానగొండ సంపత్, అలువాల కనక రాజేశం, !! కందుకూరి ఈశ్వర చారి కొయ్యడ తిరుపతి,రావుల అరవింద్ గౌడ్, కందుకూరి హరికృష్ణ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# విరగ పూసిన గోగుపువ్వు...

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**

మండలంలోని వివిధ గ్రామాల్లో గోగుపువ్వు విచిత్రంగా పూయడంపై గ్రామస్తులు వ్యవసాయదారులు ప్రత్యేక ఆచార్యంగా చూస్తున్నారు ప్రతి యేడూ హోలీ పండుగ కు 15 రోజుల ముందు పూస్తూ ప్రజలను రైతులను ఆశ్చర్యానికి గురి చేస్తూ ప్రత్యేకంగా ఆకర్షణంగా గోగుపువ్వు నిలుస్తుంది ప్రత్యేకంగా వ్యవసాయ పంట పొలాల్లో గోగుపువ్వు విచిత్రంగా కనిపించడం గోగుపువ్వా పూసిందంటే ఒలి పండుగ చిహ్నంగను ఉగాదికి కుడా సూచనలు కనిపిస్తుంటాయి కొన్ని కొన్ని వ్యవసాయ కుటుంబాలు నెలలు కాకుండా ఇలాంటి పూల మొక్కలతో హోలి పండుగ తో పాటు ఉగాదికి యాప పువ్వు మామిడి పూత కాయలు వీటిని తెలుసుకొని వ్యవసాయదారులు కాలాలను పండుగలను గుర్తించడం ఘమనర్వం.. గోగు పువ్వులు పూసిన అందాలను చూస్తే కనువిందుగా కనిపిస్తూ ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది....

# నగర సంకీర్తన లో భక్తులు

**భీమదేవరపల్లి మార్చి 9 ప్రభాతవార్త:**

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో నగర సంకీర్తనలు భక్తులు హుషారుగా హాజరయ్యారు. ఆదివారం రోజున శ్రీ శ్రీ రాధా రమణ మందిర రాజా రాఘవ దాస్ గురువు, ఏపీ ఆర్ కాలనీ వాసి అయిన శనిగరం సదానందం ఆధ్వర్యంలో సిద్ధి వినాయక అసోసియేషన్ సభ్యులు, తోపాటు ఏపీ ఆర్ కాలనీవాసులు ముల్కనూర్ సాంబమూర్తి దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నగర సంకీర్తనలు భజనలతో హుషారుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ భక్తులు ఏపీ ఆర్ కాలనీ

# సాంస్కృతిక సేనాని జాకబ్ సేవలు మరువలేనివి

## చాడ వెంకట రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజా కళాకారుడు జాకబ్ చిరస్మరణీయుడని, ప్రజా, కార్మిక కళా క్షేత్రంలో సాంస్కృతిక సేనానిగా జాకబ్ సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గోదావరిఖని న్యూ అశోక్ థియేటర్ వద్ద ప్రజా నాట్యమండలి ఏర్పాటు చేసిన జాకబ్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై జాకబ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో జరిగిన స్మారక సభలో పాల్గొని మాట్లాడారు. జాకబ్ సింగరేణి ఉద్యోగిగా ఉంటూ సిపిఐ, ఎఐటియుసికి అనుబంధంగా ఉన్న



ప్రజానాట్యమండలిలో జాతీయ స్థాయిలో ప్రజలకు, కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం తన రచనల ద్వారా, పాటల ద్వారా ప్రజా, కార్మిక కళాక్షేత్రంలో సాంస్కృతిక సేనానిగా ఉంటూ సేవలు అందించి పలువురి ప్రశంసలు అందుకున్నాడని అన్నారు. విద్యార్థి దశ నుంచే జాకబ్ అభ్యుదయ భావాలను అలవర్చుకొని, కళ ప్రజల కోసం అని నమ్మి ప్రజా నాట్య మండలి, ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాతీయ నాయకులుగా ఎదిగాడని ఆయన తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. ఇప్టా జాతీయ నాయకులు కె.స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సీనియర్ జర్నలిస్టులు మాదాసు రాంమూర్తి, మల్లావ్హురుల వంశీ, కవి, రచయిత భానూరి సత్యనారాయణ, తారా కల్చరల్ అకాడమీ బాధ్యులు సంకె రాజేష్, జాకబ్ సోదరి యాంజిలా డెవిస్‌లు పాల్గొన్నారు.

# సింగరేణికే నూతన బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలోని నూతన బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం కలిసి వినతి పత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ నూతన బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకి కేటాయించాలని, సంస్థ మనుగడని కాపాడాలని అన్నారు. సత్తుపల్లి ఓసిపి 3, ఇల్లందు ఓసిపి 3, గతంలో



అనుమతినిచ్చిన తాడిచెర్ల గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, వెంటనే ఉత్పత్తిని ప్రారంభించాలని, మణుగూరు పివికె 5, కెటికె ఓసి, ఇల్లందు ఓసిలలో బొగ్గు తీసే పనులను కాంట్రాక్టర్లతో చేయించాలని యాజమాన్య నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ద్వారానే బొగ్గును తీయించాలని, కొత్త గనుల కోసం టెండర్లు వేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, దీనికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, వైవి రావు, మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్‌కె బాజీ సైదా, ఆరెల్లి పోశం, జిగురు రవీందర్, ఎంఆర్‌సి రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తదితరులున్నారు.

# హైదరాబాద్‌కు తరలివెళ్లిన పద్మశాలి ప్రతినిధులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ పద్మశాలి మహాసభలకు రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు తరలివెళ్లారు. రామగుండం కార్పొరేషన్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు,!! ప్రధాన కార్యదర్శి బూర్ల దామోదర్ అధ్యక్షతన పద్మశాలి సేవా సంఘం, అఫీషియల్స్!! అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా), మహిళా సంఘం, యువజన సంఘం ప్రతినిధులు, సభ్యులు ప్రత్యేక బస్సులో తరలి వెళ్లారు.



పద్మశాలి ఐక్యత, అభివృద్ధి లక్ష్యసాధనలో భాగంగా హైదరాబాద్‌లో ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. మహాసభలకు వస్తున్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. తరలివెళ్లిన వారిలో పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సిరిమల్ల జయరాములు, ముఖ్య సలహాదారులు సిరిపురం నర్సయ్య, పోపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్, కోశాధికారి అనుమల లక్ష్మీనారాయణ, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుల వేణు, కోశాధికారి తాటికొండ రవీందర్, పోరండ్ల కొమురయ్య, గోలి నాగేశ్వర రావు, సత్యనారాయణ, గాలి రాజేశం, వెంకటేష్, చంద్రయ్య, శంకర్, కనకయ్య, రాజేష్, వెంగల నర్సయ్య, చింతల రాజేందర్, రాజమోళి, సుదర్శన్, రమేష్, గుండేటి సంతోష్, మహిళా సంఘం నాయకురాల్లు పోరాండ్ల వసంత, అడేపు జ్యోతి, పద్మశాలి సభ్యులున్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావని, ప్రపంచ దేశాలకు ఆయన మార్గదర్శి అని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి అన్నారు. ఆదివారం కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతి రావు పూలే, అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్, కార్యక్రమ అధ్యక్షులు ఆకునూరి బాలంకూస్‌తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే, దేశంలోని, సకలజనులకు దిక్సూచి అన్నారు. అంబేద్కర్, పూలే చూపిన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల, ఎంఈఓ ఎనగందుల కొమురయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, కొంకటి రాజయ్య, శనిగరపు పోచయ్య, ఆల్ ఇండియా



అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు బూడిద సంపత్, మేకల సురేష్, ఆకునూరి స్వామి, యెల్లావుల రాములు, అంతడుపుల శ్రీనివాస్, గొడిశెల మోహన్, గొడిశెల విజయ్, మండల చంద్రయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విజేతలకు బహుమతి ప్రధానం

సుల్తానాబాద్ ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో కుంగ్ ఫు ,కరాటే పోటీలు నిర్వహించగా పోటీల్లో చాంపియన్షిప్ లో గెలుపొందిన క్రీడాకారులకు బిజెపి రాష్ట్ర యువ నాయకుడు ఏ గోల సదయ్య గౌడ్ బహుమతులను అందజేశారు. అనంతరం సంస్థ నిర్వాహకులు సదయ్య గౌడ్ గారిని మెమొంటో ఇచ్చి శాలవాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు కరాటే మాస్టర్స్, అధిక సంఖ్యలో క్రీడాకారులు, టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## ప్రెస్‌క్లబ్ బాయ్‌కి ఆర్థిక సహాయం



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రెస్‌క్లబ్ బాయ్ ఎండి.దస్తగిరి డయాలసిస్‌తో బాధపడుతుండగా, బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఈ విషయాన్ని కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్ దృష్టికి తీసుకుపోయారు. వెంటనే కందుల సాగర్ స్పందించి దస్తగిరికి ఆర్థిక సహాయంగా 5వేల రూపాయల చెక్‌ను గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణితో కలిసి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన భూమయ్య, కోడూరి రమేష్, జెక్కన బాలు, కందుల సాగర్, బండారి అమర్, ఆవునూరి సురేష్, ఎర్రోజు సాయికృష్ణ, శనిగరపు సతీష్, పవన్ తదితరులున్నారు.

## రాజాబాబుకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద సోదరుడు రాజా బాబు ఇటీవల అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కాగా, ఆదివారం రాజాబాబు దశ దిన కర్మలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయన సతీమణి మనాలీ ఠాకూర్ పాల్గొని రాజాబాబు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మరణానంతరం వృథా మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేయడం ద్వారా మరో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారని సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారు నూక రమేష్, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అన్నారు. కాలనీకి చెందిన జాడి మీన ఇటీవల గుండెపోటుతో మరణించగా, బాధలోనూ కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ కాలనీ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంత రాములు ఆధ్వర్యంలో నేత్రదాత జాడి మీనా సంస్మరణ సభను ఆదివారం నిర్వహించారు. సంస్మరణ సభలో సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారు నూక రమేష్,!! పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతద్రాత మీనా కుటుంబ సభ్యులు భర్త జాడి వెంకటేష్, కొడుకు మనోజ్ కోడలు హేమలత, కూతురు ఆశ్రితలకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

*.గంగాధర.. ప్రభాత వార్త*

కరీంనగర్ డిపో నుండి గంగాధర మండలం కురిక్యాల మీదుగా గర్శకుర్తి, బోయినపల్లి మండలం మర్లపేట, బోయినపల్లి నుండి వేములవాడ వరకు గతంలో ఆర్టీసీ బస్సును నడిపించిన అధికారులు ఆ తర్వాత నిలిపివేశారు. ఆర్టీసీ బస్సును నిలిపివేయడంతో ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లడానికి గంగాధర మండల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. అంతేకాకుండా మినీ సిరిసిల్ల గా పేరు పొందిన గర్శకుర్తి గ్రామంలోని నేత కార్మికులు వ్యాపార వాణిజ్య అవసరాల కోసం సిరిసిల్ల పట్టణానికి వెళ్లడానికి ఇబ్బంది పడ్డారు. ఆర్టీసీ బస్సును పున: ప్రారంభిస్తే సిరిసిల్ల తో వ్యాపార వాణిజ్య అవసరాల కోసం వెళ్లడానికి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకోవడానికి సులభంగా వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా కరీంనగర్ పట్టణానికి వెళ్లడం



కూడా సులభతరం అవుతుంది. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి ్మ పథకాన్ని ప్రారంభించి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఆర్టీసీ బస్సును ప్రారంభించడంతో గంగాధర, బోయినపల్లి మండలాల్లోని మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మార్కెట్ కమిటీ



వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, రోమల రమేష్, కర్ర బాపు రెడ్డి, కొల ప్రభాకర్, రేండ్ల శ్రీనివాస్, దోమకొండ మహేష్, గంగాధర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణిస్తే ప్రపంచంలోనే గుర్తింపు

## సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి

*చొప్పదండి ప్రభాతవార్త*

నేటి ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణిస్తేనే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇదివరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అకాడమిక్ ఎక్స్పో కార్యక్రమాన్ని సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ దాసరి స్వప్న లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు ప్రతి విద్యార్థి సైంటిస్ట్ గా ఎదగాలని ఆలోచనతో ముందుకు



సాగాలని విద్యార్థులకు సూచించారు నేటి నవీననాగరి కథ యుగంలో ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానం ఉంటేనే సమాజంలో రాణిస్తారని అన్నారు పుస్తకాలతో పాటు సమాజాన్ని ఆకలింపు చేసుకొని విద్యను అభ్యసిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన పలు ప్రదర్శనలు వారు స్వయంగా పరిశీలించారు ప్రతి విద్యార్థి ఎంతో తెలివితో తయారుచేసిన ప్రదర్శనలు ఎంతో బాగున్నాయని కొనియాడారు విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలంటే తల్లిదండ్రులు కూడా తమ సంపూర్ణ సహకారాన్ని పాఠశాల యాజమాన్యానికి అందించాలని ఆయన ప్రత్యేకంగా కోరారు విద్యార్థులు తయారుచేసిన ప్రతి ప్రయోగాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి వారిని అభినందించారు ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయి నుంచి తాను నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు తమ పాఠశాలలో అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల సీనియర్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యావేత్తలు పాల్గొన్నారు

# అంబేద్కర్ ను అవమానపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

*చొప్పదండి ప్రభాతవార్త,*



అంబేద్కర్ను అవమాన పరిచిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు ఎస్సై గొల్లపల్లి అనూషకు ఫిర్యాదును అందజేశారు వివరాలు కి వెళితే..చొప్పదండి మండలంలో మాల మహానాడు బీఎస్పీ ఆధ్వర్యంలో చొప్పదండి పోలీస్ స్టేషన్ లో గురువారం రాత్రి జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నాగునూర్ గ్రామంలో దుండగులు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం పైన చెప్పుల దండ వేసి అవమానపరచడం చాలా దారుణమని, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలనీ చొప్పదండి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు యావత్ భారతదేశంకు దిగ్భ్రాంతి చెందే అంశం అని అన్నారు. నిందితుల ఎంతటి వారైనా వెనక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి వారి పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎస్సై ని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాల మహానాడు మండల అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య,బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి పిట్ట మనోహర్,పిట్టల ఉదయ్ ,పిట్ట నవీన్,కాటం శంకర్,కుక్కల రామయ్య,కాయిత లచయ్య, పిట్ట నర్సయ్య,తమ్మడి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్షకుర్తి మండలం ఏర్పాటు కట్టుబడి ఉన్నాము...

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

*గంగాధర.. ప్రభాత వార్త*



గర్శకుర్తి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చి ఎందుకు సిద్ధంగా ఉన్నాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కొత్త మండలాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కాగానే గర్షకుర్తిని కచ్చితంగా మండల కేంద్రం చేస్తాం..మండల కేంద్రం కావాల్సిన గర్షకుర్తి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు... నాలుగైదు గ్రామాలకు సెంటర్ గా పెద్ద గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించలేదు గత పాలకులు...రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరిన వెంటనే బస్సు సౌకర్యం మంజూరు చేశారు...ఒక్క ఎకరం కూడా ఎండనిచ్చే ప్రసక్తే లేదు... నీటి సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండిచొప్పదండి నియోజకవర్గ పరిధిలో సాగునీటి సమస్య లేకుండా చేస్తాం..ఇప్పటికే ఎస్సారెస్పీ వరద కాలువ పై ఓ.టి తూముల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి... వచ్చే వానాకాలం నాటికి నీరు అందించడానికి శక్తివంచన లేకుండా పని చేస్తున్న విషయం ప్రజలకు తెలిసిందే..నారాయణపూర్ రిజర్వాయర్ పనులకు ఉన్న అడ్డంకులను తొలగించే ప్రక్రియ వేగంగా సాగుతోంది..తలాపు నుంచే నీళ్లు వెళ్తున్నా పదేళ్ల పాటు చొప్పదండి ప్రజలు నీటికి నోచుకోలేదు...

# కాంగ్రెస్ నాయకుల హర్షం

*నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త*

:ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా శంకర్ నాయక్, అద్దంకి దయాకర్లను నియమిస్తూ ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న వారిని పార్టీ అధిష్టానం గుర్తించిందన్నారు. నియామకమైన ఇరువురు ఎన్నో పదవులను నిర్వహించి పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు.

# చొప్పదండి వార్త



## విద్యార్థి దశలో క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో రాణింపు



*చొప్పదండి ప్రభాతవార్త,*

విద్యార్థి దశలో క్రమశిక్షణ ఉన్నట్లయితేనే జీవితంలో రాణించడం తోపాటు స్థిరపడడానికి అవకాశం ఉంటుందని విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు కూర్మాచలం వెంకటరంగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గుమ్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000!! 2001 పదవతరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు వెంకటరంగయ్య, సత్యనారాయణ, రాములు, ఆనంద్, రాజరాజేశ్వర్, శ్రీధర్ లను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే క్రమశిక్షణను అలవర్చుకున్నట్లయితే భవిష్యత్తులో రాణించడంతోపాటు ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోహన్, నర్సింగం, మహేష్, రవి, వేణు, బాలకృష్ణ, రాములు, సుధాకర్, కమల, మమత, భార్గవి, లత, శ్రీలత, మధు శ్రీ, స్వాతి, జమున, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణిస్తేనే గుర్తింపు



*చొప్పదండి ప్రభాతవార్త,*

మహిళలు అన్ని రంగాలలో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని సాయి మహిళా సేవ సమితి ప్రధాన నాయకురాలు సభ్యురాలు దండి లావణ్య పిలుపునిచ్చారు ఈ మేరకు అంతర్జాతీయ మహిళా సమితి వేడుకలు ఘనంగా దండు లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారుచే. మహిళలు అంటే అబల కాదు సబల స్త్రీ అంటే శక్తి స్వరూపిని. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సేవా సమితి సభ్యులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దూస లావణ్య, పిట్టల పద్మావతి, బ్రహ్మణపెల్లి లత, దూస శారధ, అరుణ, స్వతంత్ర భారతి, కొంజర్ల లీలా, మంద విజయ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభకు తరలిన నాయకులు



*చొప్పదండి ప్రభాతవార్త*

,హైదరాబాదులో నిర్వహిస్తున్న పద్మశాలి మహాసభకు చొప్పదండి మండల అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో మండల పద్మశాలి సంఘం ఉపధ్యక్షుడు ఎలిగేటి మల్లేశం నాయకులు చిందం లక్ష్మీ ్మనారాయణ. భీమనాతిని చంద్రయ్య. దూస శ్రీనివాస్. మచ్చ సత్యనారాయణ. దూస మురళి. ఉడుత రాయమల్లు. ఎలిగేటి శ్రీనివాస్. అలిశెట్టి కనకయ్య. ఎలిగేటి రాజయ్య. శంకరయ్య మరియు అన్ని గ్రామాల పద్మశాలి కుల బాంధవులు తరలి వెళ్లడం జరిగింది

# రాజగోపురం ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి మర్చి 9 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాజగోపురం ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలుచేపట్టారు. స్వామి వారి సన్నిధిలో పూజలు చేస్తుప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుశ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ్ జీయర్ స్వామి ఆశీర్వాదంఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రోజు వారి జీవితంలో అనేక సమస్యలతోసతమతమైయ్యే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆధ్యాత్మికచింతనతో మానసిక





ప్రశాంతత లభిస్తుందని,అప్పుడప్పుడు ప్రజలు దైవ కార్యక్రమాల్లో పాలు పంచుకునిసుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఆనంతరంఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగాశాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీజెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, నాయకులు గొట్టే ప్రభాకర్, ఆలయ అర్చకులు నరసింహ చార్యులు,ఆలయ కమిటీసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల బీజేవైఎం అధ్యక్షులుగా మొత్కుపల్లి రాజశేఖర్

చందుర్తి మార్చి 9 ప్రభాతవార్త:



చందుర్తి మండల బీజేవైఎం అధ్యక్షులుగా మోత్కుపల్లి రాజశేఖర్ ను నియమించినట్లు బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మోకిలే విజయేందర్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి గా సిరికొండ తిరుపతి ని నియమించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డవేణి గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కి మండల ప్రజల సమస్యలపై విద్యారంగ సమస్యలపై,ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తగా,అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో భాజపా విజయాలకు కీలక పాత్ర పోషించాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు మార్త సత్తయ్య, మర్రి మల్లేశం, హన్మయ్య చారి, చింతకుంట గంగాధర్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, బోరగాయ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ గ్రామానికి ఎన్నారై వైకుంఠ రథం వితరణ

చందుర్తి,మార్చి 09 ప్రభాతవార్త:



స్వగ్రామంపై మమకారంతో తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థం ఎన్నారై కుంట మోహన్ నర్సింగాపూర్ గ్రామానికి సుమారు 3 లక్షల విలువైన వైకుంఠ రథాన్ని గ్రామ పంచాయతీకి అందించారు. ఈ సందర్భంగా ఎన్నారై కుంట మోహన్‌ను ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి మాట్లాడుతూ స్వగ్రామం పై మమకారంతో తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థం గ్రామ అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మోహన్ ను అభినందించారు, మోహన్ గతంలో కరోనా సమయంలో మండలంలోని పలు గ్రామాల్లో నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి సేవ భావాన్ని చాటాడు, ఈ కార్యక్రమంలో కాసారపు శ్రీనివాస్ రెడ్డి, శ్రీమన్నారాయణ, ఇల్లంత కుంట గణేష్, పంచాయతీ కార్యదర్శి కళాజ్యోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పునాదిలోనే నిలిచిన మోడల్ హౌస్ నిర్మాణ పనులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలో పునాదిలోనే మోడల్ హౌస్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించే ఇందిరమ్మ ఇల్లు రూ.5లక్షలతో నిర్మించేందుకు మొదటగా మోడల్ హౌస్ పనులను ప్రారంభించింది. ఇప్పటికీ నెల రోజులు గడిచినా పునాదుల వరకే పనులు చేపట్టారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొనరావుపేట మండల పరిషత్ కార్యాలయం వెనుకాల మోడల్ హౌస్ పనులు గత నెల రోజుల క్రితం ప్రారంభించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులకు సంబంధిత పనులు 15 రోజుల్లోనే పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. అయినా ఇప్పటి వరకు పనులు జరగడం లేదు. మోడల్ హౌస్ నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందని పలువురు వాపోతున్నారు. మోడల్ హౌస్‌ను చూసి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని వేచి చూస్తున్నారు. ఇప్పటిఐనా అధికారులు మోడల్ హౌస్‌ను తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నుంచి మంజూరైన ఎన్ఆర్ఈజిఎస్ 5లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ, బిజెపి రాష్ట్ర నాయకులు గోపాడి సురేందర్ రావు, గొట్టే రాంచందర్, మాజీ ఎంపిటిసి రేణుక, సురేష్, జితేందర్, దిలీప్, మండల నాయకులు తదితరులున్నారు.

# వేములవాడ వార్త



## నూకలమర్రిలో 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం భూమి పూజ

-పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మంజూరైన 15 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆదివారం యాదవ సంఘానికి వెళ్లే మార్గానికి సిసి రోడ్ల నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నూకలమర్రి గ్రామానికి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయడం సంతోషమని అన్నారు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుల భరణం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, యాదవ సంఘం అధ్యక్షులు పరశురాములు, నాయకులు పిట్టల వెంకటేశం , సామల్లరాజు,పాలకుర్తి శంకరయ్య, ఈర్య నాయక్ ,నాగుల మల్లయ్య, పోత్తూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన బండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి

–ఈనెల 12న స్వామి వారి కళ్యాణం.. 14న రథోత్సవం

చందుర్తి మార్చి 9 ప్రభాతవార్త:





చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం లాగే అధ్యయన బ్రహ్మోత్సవాలు ఆదివారం సాయంత్రం వైభవంగా ప్రారంభ మయ్యాయి, ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 14 వ తేదీ శుక్రవారం వరకు ఆరు రోజులపాటు అధ్యయన బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 12వ తేదీ బుధవారం ఉదయం 11:45 నిమిషాలకు స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నారు, అలాగే 14వ తేదీన శుక్రవారం స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహించ నున్నారు, బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ లక్ష్మణ్ గౌడ్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు, భక్తులకు వేసవిదృష్ట చలవ పందిల్లు, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది,

# సనాతన ధర్మం పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు**

**శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి స్వామి**

మంథని ప్రభాతవార్త:




సమాజంలో ప్రతి ఒక్కరూ సనాతన ధర్మం పరిరక్షణకు కృషి చేయాలని అదేవిధంగా జీవిత కాలంలో నైతిక జీవనాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభివవోద్దండ విద్యా శంకర భారతి స్వామి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని మనుగడకు మూల మనస్సు అని మనసును ఎల్లప్పుడూ మంచి ఆలోచనలపైనే కేంద్రీకరించాలని ఆయన తెలిపారు. యజ్ఞ యాగాదులు నిర్వహిస్తున్న సమయంలో అందరూ పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. వేద గడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథని లో ఆధ్యాత్మికత ఉట్టిపడుతుందని ఆయన పేర్కొన్నారు. మనసుకు మంచి ఆలోచనలు రావాలంటే ధ్యాన మార్గం ఒక్కటే పరిష్కారమని ఆయన సూచించారు. ప్రతి మనిషి సాత్విక గుణాలను మరణం చేస్తూ, అనుభవిస్తుండాలన్నారు. ప్రతిరోజు మనసులో వేలకొద్ది ఆలోచనలు వస్తుంటాయని అవి మనసు చంచలం చేస్తూ అలజడికి, అశాంతికి గురిచేస్తాయన్నారు. వీటిని అధిగమించాలంటే ధ్యానవార్ధం ఒకటే సరైనదని ఆయన చెప్పారు. స్వామివారికి ఆలయ నిర్వహకులు లోకే మనోహర్, లోకే శరత్ లు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఋగ్వేద స్వాహాకార యజ్ఞంలో భాగంగా గురు వందనము, నిత్య పూజ, గాయత్రిజప సహిత ఋగ్వేద పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజున సహస్ర ప్రభోజనం ఏర్పాటు చేశారు. బ్రహ్మశ్రీ వేదమూర్తులు చింతలపల్లి ఉమా శంకర్ గణాపాఠి వారి బృందము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేశావధాని ఆమ్నాయ వర్ధిని మిత్రబృందము ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్, ఆలయ పూజారి దహగం రమేష్, మహావాది శివ, కుదారపు ( యజ్ఞంభట్ల ) శ్రీపాద్, శ్రీరంభట్ల ఆదిత్య, అచలపురపు శ్రీనివాస్, నల్లగొండ వెంకన్న నల్లగొండ హరి, శశి భూషణ్ కాచే, మహావాది విజయ్ కుమార్, శివారెడ్డి, అవధానుల శ్రీనివాస్ తో పాటు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తజనులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానపరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

మంథనిరూరల్‌ప్రభాత వార్త:



అంబేద్కర్ ను అవమానించిన దుండగులను కఠినంగా శిక్షి ంచాలని ప్రజాసంఘాల నాయకులు ఆదివారం మంథనిలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ అనే గ్రామంలో కొంతమంది దుండగులు అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అంబేద్కర్ను అవమానపరిచారని ఈ సంఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ప్రపంచ దేశాలు అంబేద్కర్ను గొప్ప మహనీయునిగా గుర్తిస్తే భారత దేశంలో ఉన్న కొంతమంది దుండగలు ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని ఈ సంఘటనకు బాధ్యులైన దుండగలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిబూడిద గణేష్ దళిత నాయకులు బూడిద తిరుపతి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్ నాయకులు ఇరుగురాళ్ల ప్రసాద్,ఖలీల్ మాస్టర్ సంపత్ ,సర్వర్ రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో చౌడమ్మ విగ్రహావిష్కరణ

**- పాల్గొన్న బిజెపి నాయకులు**

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని నాగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చౌడమ్మ విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ బాబు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు. వారి వెంట బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, కొనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, మహిళా మోర్చ అధ్యక్షులు జయశ్రీ, మాజీ అధ్యక్షుడు గొట్టే రాంచంద్రం, సురేందర్ రావు, ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, బిజెవైఎం అధ్యక్షుడు జితేందర్, పొన్నం మహేష్, మోహన్, నాయకులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లి మార్చి 9 ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గ మహిళా డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేట్ లెవెల్ ఐ పవర్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసినందుకు సత్తుపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది.ఆనాటి విద్యార్థులు నాడు తాము చదువుకున్న పాఠశాలను చూసి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. సుమారు 25 సంవత్సరాల తరువాత వారంతా కలిసి తమ ఉపాధ్యాయులను, తోటి మిత్రులను కలుసుకొని సందడి చేశారు. ఆట పాటతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్వ విద్యార్థులు సంతోషంగా గడిపారు. అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు సంపత్, శ్రీధర్ చారి, శంకరయ్య, అశోక్ రెడ్డి, రవీందర్ రావు, లత, వాణిశ్రీలకు పూర్వ విద్యార్థులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజయ్య, బొడ్డుపల్లి సంజీవ్, మల్లీశ్వరీ, గిరి, రమాదేవి తదితరులున్నారు.

## దమ్మన్నపేటలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

*రేగొండ మార్చి 9 ప్రభాతవార్త :*

మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి నూతన భవనాన్ని ప్రారంభించారు.

# మంథని వార్త



## వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంకరి కుమార్

మంథని ప్రభాతవార్త:



మంథని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి గా నాంపెల్లి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంకరి కుమార్ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారం తో గ్రౌండ్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. గౌరవ అధ్యక్షులుగా రావికంటి మనోహర్, కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా కుక్కడపు రామ్మూర్తి, చిట్టిమెల్ల సంతోష్, కోశాధికారిగా చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శిగా విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, క్రీడా కార్యదర్శిగా మూడెత్తుల సమ్మయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా లక్కాకుల నాగరాజు, లీగల్ అడ్వైజర్ గా అడ్వకేట్ రాజేందర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత మంత్రి శ్రీధర్ బాబు

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



అభివృద్ధి ప్రధాత మంత్రి శ్రీధర్ బాబు అని ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆదివారం మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో రోడ్ల మరమ్మత్తుకై 10 లక్షలు మంజూరు చేయించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి ప్రధాత అని, మంత్రి చొరవతో ఖానాపూర్ గ్రామానికి భారీ ఎత్తున నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారి అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పుట్ట సుధాకర్, జంజర్ల నరేష్, యువజన విభాగం అధ్యక్షుడు పెగడ రాజు, ఉపాధ్యక్షుడు జంజర్ల శ్రావణ్, ఎస్సీ సెల్ డివిజన్ ఉపాధ్యక్షుడు మంథని సమ్మయ్య, నాయకులు బాస అశోక్, సంగెం గట్టయ్య, సందేవన మధుకర్, రాధారపు కోటేశ్, జంజర్ల చందర్, సోషల్ మీడియా ఇన్చార్జి రాకేష్, పర్శవేన సంతోష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి నేడు యథాతథం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి (10.03.2025) యథాత్నథగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా రద్దు చేయబడిన ప్రజావాణిని తిరిగి ఈ సోమవారం (10.03.2025) నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజల తమ అర్జీలను సమర్పించవచ్చని సూచించారు.